
## రేవంత్ కి నో అన్న బాబు...



2

TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
బుధవారం జూన్ 12, 2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం జూన్ 12, 2024 పేజీలు :8 వెల :రూ 6/-

# నేడే చంద్రబాబు ప్రమాణ స్వీకారం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

గన్నవరం గ్రామీణం: చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు మంగళవారం సాయంత్రానికి పూర్తయ్యాయి. కృష్ణా జిల్లా కేసరపల్లిలో సభాప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాలుగోసారి బుధవారం మధ్యాహ్నం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు, అగ్రనటులు చిరంజీవి, రజనీకాంత్ తదితరులు వస్తుండడంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. గన్నవరం మండలం కేసరపల్లిలో సభ కోసం 11.18 ఎకరాలను సిద్ధం చేశారు. 36 గ్యాలరీల్లో అందరికీ వేదిక కనిపించేలా ఎల్ఈడీ తెరలను ఏర్పాటుచేశారు. వీఐపీల కోసం ప్రత్యేకంగా నాలుగు గ్యాలరీలు సిద్ధం చేశారు.

**ఐదు చోట్ల పార్కింగ్ ప్రదేశాలు**

వాహనాల పార్కింగ్ కోసం వివిధ చోట్ల 56 ఎకరాలను కేటాయించారు. విజయవాడ వైపు నుంచి వచ్చే వాటి కోసం ముస్తాబాద రోడ్డులో ఎస్ఎల్వీ సమీపంలోని పార్కింగ్ ఇచ్చారు. ఈ ప్రాంతం సభా వేదికకు 1.5 కి.మీ దూరం. అక్కడి నుంచి కాలినడకన సభా ప్రాంగణానికి చేరుకోవాలి. వేదిక నుంచి 700 మీటర్ల దూరంలోని ఎలైట్ విస్టా వద్ద రెండో పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటుచేశారు. ఏలూరు వైపు నుంచి వచ్చే వారికి ఏర్పాటుచేసిన పార్కింగ్.. వేదికకు 730 మీటర్ల దూరంలో ఉంది. మేధా టవర్స్ వద్ద వేదికకు 300 మీటర్ల దూరంలో ప్రముఖుల కోసం మరో పార్కింగ్‌ప్రదేశాన్ని ఉద్దేశించారు.

**గన్నవరం విమానాశ్రయం వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు**

భద్రతా దళాల గుప్పిట ప్రాంగణం

కార్యక్రమానికి అత్యంత ప్రముఖులు తరలివస్తుండడంతో పోలీసులు భారీగా భద్రతా చర్యలు చేపట్టారు. దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. విజయవాడకు 3వేల మంది పోలీసులను కేటాయించారు. గన్నవరం విమానాశ్రయం, పరిసర ప్రాంతాలు, కేసరపల్లి మిగతా 2 పేజీలో

### 14 ఏళ్లు ముఖ్యమంత్రి.. 15 ఏళ్లు ప్రతిపక్ష నేత
### 28 ఏళ్లకే ఎమ్మెల్యే.. 30 ఏళ్ల వయసులోనే మంత్రి
### 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానం.. స్ఫూర్తిదాయకం
### రాజకీయ జీవితమంతా సంఘర్షణల మయం
### 52 రోజులు జైల్లో పెట్టినా తొణకని.. బెణకని ధీశాలి
### జాతీయ రాజకీయాల్లోనూ ఆయనది కీలక పాత్ర
### అమరావతి రూపశిల్పి.. నవ్యాంధ్రకు సీఈఓ
### అంతర్జాతీయ స్థాయిలోనూ అపార గౌరవం
### నాలుగోసారి ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణం



## చంద్రబాబు ప్రమాణ స్వీకారనికి చిరు రజనీకాంత్

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



ఆంధ్రప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవంలో తారా తోరణం వేదికకు ప్రత్యేకించి గ్లామర్ అద్దనుంది. జూన్ 12న ఉదయం 11:27 గంటలకు గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్‌లో ఈ వేడుక జరగనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసం పలువురు స్టార్లు స్థానిక విమానాశ్రయంలో అడుగుపెడుతున్నారు. ఇప్పటికే పలువురు స్టార్లు

## నాన్ వెజ్ వినియోగంలో తెలంగాణ టాప్

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



నాన్ వెజ్ వినియోగంలో తెలంగాణ టాప్.. తాజా రిపోర్టు అయితే.. కేవలం పది రోజుల వ్యవధిలోనే కేజీ మాంసం రూ.వెయ్యికు పైనే ధర పలుకుతుందన్న విషయం తాజా సర్వే లెక్కకట్టింది. మరేదైనా ముక్క ఉండాలన్నట్లుగా మారింది తెలంగాణలో. ముక్కలేకుంటే బంధాలు ముక్కలైపోతాయన్నట్లుగా మారిపోయింది. దీంతో.. నాన్ వెజ్ వినియోగం తెలంగాణలో అదరగొట్టేస్తోంది. దేశంలో టాప్ నాన్ వెజ్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలుస్తోంది. నాన్ వెజ్ వినియోగంలో జాతీయ సగటు కంటే ఎక్కువగా లాగించేస్తున్న విషయం తాజాగా వెల్లడైన రిపోర్టు స్పష్టం చేస్తోంది. తాజాగా వెల్లడైన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో దేశంలో 70 శాతానికి పైగా ప్రజలు మాంసాహారాన్ని ఇష్టపడుతున్నట్లుగా తేలింది. దేశం మొత్తంలో 16.6 శాతం మంది పురుషులు.. 29.4 శాతం మంది మహిళలు తప్పించి.. మిగిలిన వారంతా నాన్ వెజ్ ను ఇష్టంగా లాగించేస్తారని తేల్చారు. ఇక.. దేశంలో నాన్ వెజ్ ఎక్కువగా తినే రాష్ట్రాల్లో 98.7 శాతంతో తెలంగాణ టాప్ ప్లేస్ లో ఉండగా.. రెండో స్థానంలో పశ్చిమ బెంగాల్ నిలిచింది. ఈ రాష్ట్రంలో నాన్ వెజ్ తినే వారు 98.5 శాతం. మరో తెలుగు రాష్ట్రమైన ఏపీలో 98.25 శాతంగా తేలింది. మిగతా 2 పేజీలో

# అభివృద్ధి కై మరో అడుగు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



తెలంగాణలో ఎన్నికల కోడ్ ముగియడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దూకుడు పెంచేశారు తెలంగాణలో ఎన్నికల కోడ్ ముగియడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దూకుడు పెంచేశారు. పాలనపై పూర్తి ఫోకస్ పెట్టడంతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి మార్క్ డెసిషన్స్ ఎలా ఉంటాయో అందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సరికొత్తగా బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మొదటిగా ఈ విధానాన్ని సెక్రటేరియట్ నుంచే అమలు చేయడానికి అన్ని సన్నాహాలు జరుపుతున్నట్లు ప్రభుత్వ ఉద్యోగస్తులు అంటేనే టైం అసలు పాటించరు అనే విమర్శ ఉంది. పైగా చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు సమయానికి రారు.. సమయం కాకముందే వెళ్ళిపోతారు. ఇలా లేటుగా వచ్చి

# కేసీఆర్‌కు కమిషన్ నోటీసు

**అక్షర విజేత తెలంగాణ స్టేట**

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు ఒప్పందం అంశాల్లో తీసుకున్న నిర్ణయాలపై మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ నోటీసు జారీచేసింది. ఈ నెల 15లోగా రాతపూర్వకంగా సమాధానాలు పంపాలని నిర్దేశించింది. ఈ విషయాన్ని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి స్వయంగా వెల్లడించారు. సమాధానం ఇచ్చేందుకు జులై నెలాఖరుదాకా సమయం ఇవ్వాలని కేసీఆర్ కోరినట్లు తెలిపారు. కమిషన్ కార్యాలయంలో మంగళవారం జస్టిస్ నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడారు. విచారణలో ఇప్పటివరకు గుర్తించిన అంశాలను వివరించారు. "యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం టెండరు పద్ధతిలో కాకుండా మిగతా 2 పేజీలో








# అభివృద్ధి కై మరో అడుగు



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఒకవేళ పాటించకపోతే తెలిసిపోతుంది అన్న భయంతో ఆయన పాటించేవాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. దీంతో వారు ఎక్కువ సమయం అందుబాటులో ఉండడంతో పాటు పనిలో వేగం కూడా పెరుగుతుంది. తద్వారా సమస్యలు సమయానికి సులభంగా పరిష్కారం కూడా అవుతాయి. అందుకే రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి, మంత్రులతో పాటు ఎస్ఎస్ , సెక్రటరీల నుంచి అటెండర్స్ వరకు ఈ బయోమెట్రిక్ విధానాన్ని పాటించే విధంగా ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నారు . ఉద్యోగస్తుల వేలిముద్రలు బయోమెట్రిక్ మిషన్ లో నమోదు చేయడం ద్వారా వారి అటెండెన్స్ తీసుకోవడం ఎంతో సులభం అవుతుంది. ఆఫీస్ కి వచ్చిన వెంటనే బయోమెట్రిక్ మిషన్ లో పంచ్ మార్క్ వేయాలి. మనం ఎన్ని గంటలకు వస్తున్నాం, ఎన్ని గంటలకు వెళ్తున్నాం అన్న విషయాలు ప్రతినెల ఈ మిషన్ నుంచి అనుసంధానించిన కంప్యూటర్ డేటా ద్వారా తెలుసుకోవచ్చు. మొదట ఈ విధానాన్ని సెక్రటేరియట్లో పని చేస్తున్న అందరూ ఉద్యోగస్తులకు తప్పనిసరిగా అవలంబించాలని రేవంత్ సర్కార్ సమాలోచన జరుపుతున్నట్లు టాక్. ఆ తర్వాత జిల్లాలకు క్రమంగా దీన్ని విస్తరించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానాన్ని ఉండేలా చర్యలు తీసుకుంటారట. అయితే ఇటువంటి విధానాలు ప్రభుత్వ ఉద్యోగులు ఎంతవరకు ఆమోదిస్తారు అన్న విషయం ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగస్తుల విధానాలు వేరుగా ఉన్నాయి.. మరి అలాంటి సమయంలో ఈ కొత్త నిబంధనలను వాళ్ళు ఎలా స్వీకరిస్తారు అన్న విషయంపై కూడా రేవంత్ సర్కార్ తర్జనభర్జన పడుతోంది. ఏదేమైనాప్పటికీ ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి అనే ఉద్దేశంతో ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడానికి రేవంత్ వెనకాడడం లేదు. ఎలా స్పందిస్తారో చూడాలి.

# రేవంత్ కి నో అన్న బాబు...

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



అంతే కాదు బాబు పిలిస్తే తప్పకుండా తాను ప్రమాణ స్వీకారానికి హాజరవుతాను అని కూడా చెప్పారు. %దీఎ: ౦బజుఞుౕ౧ఴ ణవ౦ని ఎ 11 జీబఅవ 2024 6:05౹రావీ% పొరుగున ఉన్న తెలంగాణా ముఖ్యమంత్రి దాని కంటే ఎక్కువగా చంద్రబాబుకు ఒకనాటి శిష్యుడు రేవంత్ రెడ్డికి బాబు ప్రమాణ స్వీకార ఆహ్వానం అందలేదా అంటే ప్రచారంలో ఉన్న దాని ప్రకారం చూస్తే అవును అనే జవాబు వస్తోంది. నిజానికి బాబు ఈసారి ఎన్నికల్లో గెలిచాక ఫోన్ లో రేవంత్ రెడ్డి అభినందించారు. అంతే కాదు బాబు పిలిస్తే తప్పకుండా తాను ప్రమాణ స్వీకారానికి హాజరవుతాను అని కూడా చెప్పారు. ఇంతటి కీలక కార్యక్రమంలో రేవంత్ రెడ్డి తప్పకుండా ఉంటారు అని అంతా అనుకున్నారు. కానీ బిగ్ ట్విస్ట్ ఏంటి అంటే రేవంత్ రెడ్డికి బాబు ఆహ్వానించడం లేదు అని. దానికి కారణాలు ఆరా తీస్తే బాబుకు రేవంత్ మీద కోపం ఏమీ లేదు. రాజకీయ పరిణామాల నేపథ్యంలోనే అలా జరిగింది అని అంటున్నారు. మరో వైపు చూస్తే అమిత్ షా వస్తున్నారు. ఇలా బీజేపీ దిగ్గజ నేతలు ఇద్దరూ వస్తున్న ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావించే ఇలా చేశారు అని అంటున్నారు. ఒక వైపు బీజేపీకి సొంతంగా మెజారిటీ రాక బాబు మీద ఆధారపడింది. ఇంకో వైపు ఇండియా కూటమి కూడా అధికారం కోసం కాచుకుని కూర్చుంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సీఎం ని పిలిస్తే బాబు మీద కూడా మోడీ షాలకు అనుమానాలు వస్తాయి. ఏపీకి కేంద్రంలో బీజేపీ సాయం చాలా అవసరం.ఇపుడు రేవంత్ రెడ్డి రూపంలో వీటికి ఇబ్బందులు తెచ్చుకోవడం అవసరమా అన్న చర్చ సాగిన మీదటనే ఆయనకు నో చెప్పేశారు అని అంటున్నారు. మోడీ తెలంగాణాలో అధికారంలోకి ఎలాగైనా రావాలని చూస్తున్నారు. అదే విధంగా చూస్తే ఇండియా కూటమి పైనా కాంగ్రెస్ పైనా బీజేపీ ఎప్పటికపుడు నిప్పులు చెరుగుతూ ఉంటుంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులను ఎన్డీయే ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి పిలవడం భావ్యం కాదనే బాబు ఇలా చేశారు అని అంటున్నారు. మరో వైపు బాబు నాయకత్వంలో రెండు రాష్ట్రాల మధ్య మంచి సంబంధాలు ఉండాలని విభజన చట్టంలోని అంశాలను అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. అయితే ప్రమాణ స్వీకారానికి కాకపోయినా ఆ తరువాత అయినా ఇద్దరు ముఖ్యమంత్రులు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించుకోవడానికి సమావేశం అయ్యే వీలు ఉందని అంటున్నారు.

# నేడే చంద్రబాబు ప్రమాణ స్వీకారం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



గన్నవరం గ్రామీణం: చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు మంగళవారం సాయంత్రానికి పూర్తయ్యాయి. కృష్ణా జిల్లా కేసరపల్లిలో సభాప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాలుగోసారి బుధవారం మధ్యాహ్నం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు, అగ్రనటులు చిరంజీవి, రజనీకాంత్ తదితరులు వస్తుండడంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. గన్నవరం మండలం కేసరపల్లిలో సభ కోసం 11.18 ఎకరాలను సిద్ధం చేశారు. 36 గ్యాలరీల్లో అందరికీ వేదిక కనిపించేలా ఎల్ఈడీ తెరలను ఏర్పాటుచేశారు. వీఐపీల కోసం ప్రత్యేకంగా నాలుగు గ్యాలరీలు సిద్ధం చేశారు.

**ఐదు చోట్ల పార్కింగ్ ప్రదేశాలు**

వాహనాల పార్కింగ్ కోసం వివిధ చోట్ల 56 ఎకరాలను కేటాయించారు. విజయవాడ వైపు నుంచి వచ్చే వాటి కోసం ముస్తాబాద రోడ్డులో ఎస్ఎల్‌వీ సమీపంలోని పార్కింగ్ ఇచ్చారు. ఈ ప్రాంతం సభా వేదికకు 1.5 కి.మీ దూరం. అక్కడి నుంచి కాలినడకన సభా ప్రాంగణానికి చేరుకోవాలి. వేదిక నుంచి 700 మీటర్ల దూరంలోని ఎలైట్ విస్టా వద్ద రెండో పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటుచేశారు. ఏలూరు వైపు నుంచి వచ్చే వారికి ఏర్పాటుచేసిన పార్కింగ్.. వేదికకు 730 మీటర్ల దూరంలో ఉంది. మేధా టవర్స్ వద్ద వేదికకు 300 మీటర్ల దూరంలో ప్రముఖుల కోసం మరో పార్కింగ్‌ప్రదేశాన్ని ఉద్దేశించారు.

**గన్నవరం విమానాశ్రయం వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు**

భద్రతా దళాల గుప్పిట ప్రాంగణం

కార్యక్రమానికి అత్యంత ప్రముఖులు తరలివస్తుండడంతో పోలీసులు భారీగా భద్రతా చర్యలు చేపట్టారు. దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. విజయవాడకు 3వేల మంది పోలీసులను కేటాయించారు. గన్నవరం విమానాశ్రయం, పరిసర ప్రాంతాలు, కేసరపల్లి సభా ప్రాంగణం లోపల, వెలుపల 7వేల మందికి రక్షణ విధులు అప్పగించారు. 60మంది పైగా ఐపీఎస్ అధికారులను నియమించారు. డీజీ హోదా మొదలు ఎస్పీ ర్యాంకు వరకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. వీరికి తోడుగా ట్రైనీ ఐపీఎస్‌లూ వచ్చారు. వీవీఐపీల వాహనశ్రేణి నేరుగా వేదిక వచ్చేందుకు వీలుగా ప్రత్యేక బీటీ రోడ్లను నిర్మించారు. ప్రాంగణాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

**పాస్‌లు ఉంటేనే జాతీయ రహదారిపైకి అనుమతి**

ప్రాంగణం పక్కనే ఉన్న జాతీయరహదారిపై ట్రాఫిక్‌జామ్ కాకుండా పోలీసులు చర్యలు ప్రారంభించారు. కార్యక్రమానికి పాస్‌లు ఉన్నవారినే చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపైకి అనుమతించనున్నారు. పాస్‌లు లేనివారిని రోడ్లపైకి అనుమతించబోమని విజయవాడ పోలీసు కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ చెబుతున్నారు. సభకు వచ్చేవారు లగేజీ తీసుకెళ్లేందుకు అనుమతి లేదని, వాహనాల్లో ఉంచి ప్రాంగణంలోకి రావాలని పోలీసులు కోరుతున్నారు.

**బెంగళూరు పూలతో వేదిక**

వేదికను అందంగా అలంకరించే బాధ్యతను ఉద్యానశాఖకు అప్పగించారు. భారీగా ఏర్పాటుచేసిన వేదిక అందంగా కనిపించేందుకు ప్రత్యేకంగా వివిధ రకాల పూలను బెంగళూరు నుంచి తెప్పించారు. వేదికతో పాటు వీవీఐపీల విశ్రాంతి గదులనూ పూలతో అలంకరించారు.

**సైకిల్‌పై కదిరి నుంచి..**

చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం హిందూపురం జిల్లా కదిరి నుంచి 480 కి.మీ. మేర సైకిల్‌పై తెదేపా కార్యకర్త సతీష్ కేసరపల్లి వచ్చాడు. ఈ నెల 8న కదిరిలో బయలుదేరిన సతీష్, మంగళవారం మధ్యాహ్నం సభాప్రాంగణానికి చేరుకున్నారు. 'వైకాపా పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచకాలే. ఆ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే దాడులు చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి జైలుకు తరలించినప్పుడు కదిరి నుంచి సైకిల్‌పై వెళ్లాను. ఐదేళ్ల అరాచక వైకాపాను గద్దె దింపిన తెదేపా అధినేత.. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్నారని సైకిల్‌పై వచ్చాను' అని సతీష్ వివరించారు.

# కేసీఆర్‌కు కమిషన్ నోటీసు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఆయా అంశాల్లో సమగ్ర సమాచారం కోసం ఇప్పటివరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు 25 మంది అధికారులు, ప్రజాప్రతినిధులకు లేఖలు రాశాం. ఇంధన శాఖలో గత భారాస ప్రభుత్వంలో పనిచేసిన ముఖ్య కార్యదర్శులు సురేష్ చందా, అర్విందకుమార్, ఎస్.కె.జోషి, అజయ్ మిశ్రలతో పాటు ట్రాన్స్‌కో-జెన్‌కో మాజీ సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావును విచారించి వివిధ అంశాలపై వివరాలు సేకరించాం. ప్రొఫెసర్ కోదండరాం, విద్యుత్ ఉద్యోగి రఘు, ఈ రంగ నిపుణులు వేణుగోపాల్ కూడా కొంత సమాచారం అందించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలనే అమలు చేశాం తప్ప జెన్‌కోగానీ, ఇతర విద్యుత్ సంస్థలుగానీ స్వతంత్రంగా నిర్ణయం తీసుకోలేదని అధికారులు తెలిపారు. తాను కొద్దికాలం మాత్రమే పనిచేశానని.. ఈ మూడింటి విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని సురేష్ చందా వివరణ ఇచ్చారు. ఎస్.కె.జోషి, అర్విందకుమార్‌లు మంగళవారం విచారణకు హాజరై కొంత సమాచారం ఇచ్చారు.

**తొలుత ఒక జీవో.. తర్వాత మరొకటి**

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉందన్న కారణంగా రెండు వేల మెగావాట్లను దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల వద్ద కొనుగోలు చేసేందుకు తొలుత ఒక జీవో ఇచ్చారని, రెండు నెలల అనంతరం దేశంలో ఎక్కడి నుంచైనా కరెంటు కొనుగోలు చేయవచ్చంటూ ఆ జీవోను మార్చి మరొకటి ఇచ్చారని ఎస్.కె.జోషి కమిషన్‌కు వివరించారు.

**'అత్యవసరం'లో అనుమానాలు**

టెండరు ప్రక్రియ లేకుండా ఒప్పందం ఎందుకు చేసుకున్నారని.. ఆ సమయంలో విధుల్లో ఉన్న అధికారులను ప్రశ్నించాం. కరెంటు కొరత వల్ల అత్యవసరంగా కొనుగోలు చేయాల్సి వచ్చినందున నేరుగా ఒప్పందం చేసుకున్నట్లు వారు చెప్పారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయం మేరకు అలా చేసినట్టు చెప్పారు. ఆ దిశగా దస్త్రాలు పరిశీలించగా.. మరో ఆసక్తికర అంశం వెల్లడైంది. ఒప్పందం చేసుకునే సమయంలో ఛత్తీస్‌గఢ్‌లో విద్యుత్ కేంద్రం నిర్మాణ దశలో ఉందని తేలింది. చివరికి మూడేళ్ల తర్వాత 2017లో కరెంటు సరఫరా మొదలుపెట్టిన ఆ రాష్ట్రం నాలుగు సంవత్సరాలపాటు కొనసాగించి.. ఆ తర్వాత ఆపేసినట్టు గుర్తించాం. ఈ మొత్తం వ్యవహారంలో ఎంత నష్టం వాటిల్లింది? నిర్ణయం ఎక్కడ జరిగిందనేది తెలుసుకోవాల్సి ఉంది.

**భద్రాద్రి నిర్మాణంపైనా సందేహాలు**

**భద్రాద్రి విద్యుత్ కేంద్రం నిర్మాణం**

విషయంలోనూ అనేక అనుమానాలున్నాయి. దాన్ని సబ్‌క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించాలని అప్పటి భారాస ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బొగ్గు అదనపు కొనుగోలు రూపంలో ఏటా రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల నష్టం రావడమే కాకుండా వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. దేశవ్యాప్తంగా అన్నిచోట్లా సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం జరుగుతుండగా, భద్రాద్రిని మాత్రం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించారు. సత్వరమే నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో ఆ సాంకేతికత వైపు వెళ్లినట్లు అప్పటి అధికారులు చెప్పారు. కానీ భద్రాద్రి ప్రారంభానికి ముందే కొత్తగూడెంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ఒక యూనిట్ నిర్మాణం జరిగినా.. ఆ విషయాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదన్నది ప్రశ్న. మరోవైపు యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని టెండరు ప్రక్రియతో కాకుండా నామినేషన్ పద్ధతిలో ఇచ్చారు. దీనిపై భెల్ మాజీ, ప్రస్తుత సీఎండీల నుంచి వివరణ అడిగాం. ఇప్పటివరకు యాదాద్రిలో విద్యుదుత్పత్తి ప్రారంభం కాలేదు. త్వరలో ప్రారంభిస్తామంటున్నారు. ఇటీవల నేను వెళ్లి పరిశీలిస్తే యాదాద్రి ప్లాంటుకు బొగ్గు తరలించడానికి అవసరమైన రైల్వే లైన్ నిర్మాణం కూడా పూర్తికాలేదని తేలింది" అని జస్టిస్ నరసింహారెడ్డి వివరించారు.

**ముందే హెచ్చరిస్తూ అర్విందకుమార్ లేఖ..**

'ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం వల్ల రాష్ట్రంపై భారీగా ఆర్థికభారం పడే అవకాశాలున్నాయని అప్పట్లో రాష్ట్ర ఇంధనశాఖ కార్యదర్శిగా ఉన్న అర్విందకుమార్ 2016 నవంబరులో తెలంగాణ ఈఆర్‌సీకి లేఖ రాశారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేస్తే డబ్బు ఆదా అవుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ తర్వాత తాను బదిలీ అయ్యానని, ఏం జరిగిందో తనకు తెలియదని అర్విందకుమార్ మంగళవారం కమిషన్‌కు తెలిపారు. ఆయన బదిలీ అయ్యాక ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారో తెలుసుకోవడానికి దస్త్రాలు పరిశీలిస్తున్నాం.

**అర్విందకుమార్ లేఖపై ఈఆర్సీ కూడా దృష్టి**

పెట్టినట్లు కనిపించలేదు. రెండు రాష్ట్రాలు విద్యుత్ ఒప్పందం చేసుకున్నప్పుడు విక్రయ ధరను నిర్ణయించే అధికారం కేంద్ర రెగ్యులేటరీ కమిషన్‌కి ఉంటుంది. ఛత్తీస్‌గఢ్ నుంచి కొనుగోలు ఒప్పందం విషయంలో ధర నిర్ణయాధికారం ఆ రాష్ట్ర ఈఆర్‌సీకే ఇవ్వడానికి అప్పటి తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. దీంతో అధికంగా చెల్లింపులు చేయాల్సి వచ్చినట్టు కమిషన్ దృష్టికి వచ్చింది' అని జస్టిస్ నరసింహారెడ్డి పేర్కొన్నారు.

# మంచి నీళ్ల పథకాన్ని ముంచేశారు!



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పట్టణాల్లో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్న లక్ష్యం నెరవేరకముందే ప్రాజెక్టు గడువు నెలాఖరుతో ముగియనుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు ఇవ్వకపోవడంతో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) తన వాటాను పూర్తిగా విడుదల చేయలేదు. ఫలితంగా అనేకచోట్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయి నిష్ప్రయోజనం అవుతున్నాయి. ప్రభుత్వం ప్రాజెక్టును తీసుకుంది.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 12, 2024
హైదరాబాద్

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్




అక్షర విజేత.మెదక్
మెదక్: నియోజకవర్గ పరిధిలో కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీల పైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారిని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు సకాలంలో అందించాలని తెలిపారు. వానాకాలం మొక్కలు నాటడం లక్ష్యాన్ని నెరవేర్చారన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని, ఎమ్మెల్యే తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేస్తూ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం అధికారులు పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,డిఆర్డిఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరిన సరిత..

### జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య...



అక్షర విజేత గద్వాల బ్యూరో:
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కని జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్, గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మర్యాద పూర్వకంగా కలిసి,గద్వాల నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ లో గల నూతన సీసీ రోడ్లు, డ్రైయినేజీ,ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతి భవనాలు లేని గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం పలు అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని మంత్రి సీతక్కను జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య కోరారు.. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా శానిటేషన్ లను పంచాయతి లకు అందించేందుకు గాను కృషి చేయాలని వినతిపత్రంలో సీతక్కకు సరితమ్మ తెలిపారు...

## ఎరుకల వెంకటయ్య మృతి చాలా బాధాకరం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



అక్షర విజేత దేవరకొండ రూరల్ :-
దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి కాలనీకి చెందిన ఎరుకల వెంకటయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళుర్పించి,వారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు చందంపేట జేపీటిసి బుచ్చి లచ్చిరం నాయక్,దేవరకొండ జేపీటిసి అరుణ సురేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలను రాబట్టాలి.

### ఎమ్మెల్యే బాలు నాయక్ .





అక్షర విజేత దేవరకొండ రూరల్ :-
దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో కస్తూర్బా,మోడల్ స్కూల్ ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
లి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల మరియు కళాశాలలో విద్యుత్, టాయిలెట్లు,ప్రహరీ గోడ నిర్మాణం తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.
రాష్ట్రంలో వెలాదిగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతున్నారు.
విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు. ప్రతి బాలికల పాఠశాల మరియు కళాశాలల వద్ద ఇవ్ టీజింగ్,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారికి అదేశించి,అట్టి పరిసర ప్రాంతాలలో తన సొంత నిధుల నుంచి కెమెరాలు ఏర్పాటు చేయిస్తానాని హామీ ఇచ్చారు.

## సామాజిక బాధ్యతగా ఉచితవైద్య శిబిరాలు

### మెడికవర్ ఆసుపత్రి ప్రధాన డాక్టర్ గుర్రం కిరణ్

### నాయిబ్రాహ్మణ సంఘంలో ఉచిత గుండె వైద్య శిభిరం సక్సెస్



అక్షర విజేత జగిత్యాల ప్రతినిధి
సామాజిక బాధ్యతగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యాన్ని చేరువ చేస్తున్నామని ఆసుపత్రి ప్రధానవైద్యులు గుర్రం కిరణ్ అన్నారు.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, జగిత్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంయుక్త ఆద్వర్యంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులకు ఉచిత గుండె వైద్య శిభిరం నిర్వహించారు.ఈ శిభిరంలో 120 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేశారు. ఆసుపత్రి గుండె వైద్యులు డాక్టర్ రామనాథం, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు అందించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి సెలవులతో సంబంధం లేకుండా రాత్రి పగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్, ఉపాధ్యక్షులు మర్రిపెల్లి గంగరాజం, కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, జాయింట్‌సెక్రటరీ మర్రిపల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, చంద్రశేఖర్, సాయితేజ, సిబ్బంది పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి



అక్షరవిజేత,చారకొండ:
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం గ్రామాల్లో వినియోగ దారులందరికీ అమలు చేయాలని చారకొండ మండల బిజెపి ఉపాధ్యక్షులు సిమర్ల సత్యం యాదవ్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలో సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 2 వందల యూనిట్ల విద్యుత్ వాడుతున్న వినియోగదారులకు ప్రతి వినియోధారానికి గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరారు.మండలంలో విద్యుత్ సిబ్బంది కొంతమందికి మాత్రమే జీరో బిల్లులు అందించారని,వినియోగదారులందరికీ జీరో బిల్లులు అందించాలని అన్నారు.

## మొసలిని పట్టుకున్న పోలీస్





అక్షర విజేత కృష్ణ
కృష్ణ మండలంలోని కృష్ణ గ్రామంలో ని పోస్ట్ ఆఫిస్లోకి అనుకోకుండా ముసలి ప్రతేక్షం అయింది అది చుసినవారు పరుగులు తీయడంతో పోలీస్ వారికి సమాచారం ఇచ్చారు పోలీస్ ఎఎస్ఐ సురేందర్ కానిస్టేబుల్ భారత్ గౌడ్ వచ్చి దానిని చాక చక్యంతో పట్టుకుని కృష్ణ నదిలోకి వాదిలారు ఎలా వచ్చింది అని అరా తీయగా దిగువన వర్షాలు కురవడంతో కృష్ణ నది ప్రవాహనికి కొట్టుకుచ్చినట్టు నది ప్రవాహానికి దారి తప్పి వచ్చినట్లు తెలిపారు ముసలని పట్టుకోవడానికి సహాశించిన ఎ ఎస్ఐ సురేందర్ కానిస్టేబుల్ భారత్ గౌడ్ ను గ్రామస్తులు అభినందనలు తెలిపారు

## కాగజ్ నగర్ రైల్వేస్టేషన్ మూడవ ప్లాట్ ఫాంలో సౌకర్యాల కరువు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలో రైల్వే స్టేషన్లో కొత్తగా ఏర్పాటు చేసిన మూడో ప్లాట్ ఫారం అసౌకర్యాలతో ఉందని డివైఎఫ్ఐ కొమురంభీం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెడం టీకనంద్, గొడిసెల కార్తిక్ ఆరోపిస్తున్నారు. మంగళవారం రైల్వే ప్లాట్ ఫాంను వారు పరిశీలించి మాట్లాడారు. ప్రయాణికులు ఎండలో పడిగాపులు కాయాల్సి వస్తోందని అన్నారు. రైల్వే అధికారులు సిబ్బంది వెంటనే స్పందించి అదనంగా షెడ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## నీట్ ఎగ్జాం,మళ్లీ నిర్వహించాలంటూ ఎన్ఎస్ యు ఐ ధర్నా.




అక్షర విజేత:మరికల్/ ధన్వాడ
మరికల్ :నీట్ ఎగ్జాం మళ్లీ నిర్వహించాలంటూ ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ పేట జిల్లా నాయకులు మహమ్మద్ అన్వర్ సదత్ మాట్లాడుతూ రి-నీట్ ఎక్సమ్ నిర్వహించాలంటూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు నీట్ ఎగ్జాంలో జరిగినటువంటి పేపర్స్ స్కాం వల్ల ఎంతోమంది నిరుపేద విద్యార్థులు నష్టపోవడం జరిగిందని ఆయన తెలిపారు. కాబట్టి వెంటనే మళ్ళీ నీట్ ఎగ్జాం నిర్వహించే వరకు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ పేట జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



విజేత
బుధవారం జూన్ 12, 2024
హైదరాబాద్



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## వర్షాలు ఈసారి సమృద్ధిగా కురవాలని


**11కోట్ల, 11లక్షల, 11వేల లిఖిత రామ నామాలతో**

**సీతారాములను అభిషేకించిన రామకోటి రామరాజు**



అక్షర విజేత గజ్వేల్ :-
ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రతి రైతు ఆనందంగా ఉండాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మంగళవారం నాడు 11కోట్ల, 11లక్షల, 11వేల లిఖిత అమృత శ్రీరామ నామాలతో సీతారాములకు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ప్రత్యేకంగా అభిషేకించి పూజించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసినట్లయితే పంటలు పండుతాయన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా ఆస్థవ్యస్థంగా మారుతుందన్నారు.

## సుస్థిర ప్రభుత్వానికే ప్రజల మద్దతు బీజేపీ నాయకులు రాస బిక్షపతి యాదవ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
గత రెండు పర్యాయాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై కాంగ్రెస్ ఎంత విష ప్రచారం చేసిన ప్రజలు సుస్థిర ప్రభుత్వం సమర్థ నాయకత్వానికి మద్దతు పలుకుతూ మూడవసారి బిజెపికి ప్రజలు అధికారం కట్టబెట్టారని బిజెపి నాయకులు రాస బిక్షపతి యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి బిజెపి పార్టీపై అధికారంలోకి రాకుండా విశ్వ ప్రయత్నం చేసిన ప్రజలు బిజెపికి అధికారం కట్టబెట్టారని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ అంతర్జాతీయంగా భారతదేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు కల్పించిన మోడీపై విష ప్రచారం చేస్తూ కేంద్రంలో బిజెపి పార్టీ మూడోసారి అధికారంలోకి రాకుండా ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతు ఉన్నన్ని రోజులు బిజెపి పార్టీని ఏమి చేయా లేరని అన్నారు. ఎన్నికలలో ఒంటరిగా బిజెపి పార్టీ 240 సీట్లు తెచ్చుకుందని ఎన్నో పార్టీలతో కూటమిగా అవతరించిన ఇండియా కూటమికి 234 సీట్లు వచ్చాయని మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ మరెన్నో అద్భుత విజయాలు సాధిస్తారని త్వరలోనే భారతదేశం అగ్ర దేశంగా అవతరించనున్నట్లు తెలిపారు.
తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలోరాష్ట్రంలో బిజెపి అధికారంలోకి తప్పక వస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు.



# సేంద్రియ పద్ధతిలో పండించిన పంట ఉత్పత్తులతో మంచి ఆరోగ్యం

**అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి విత్తనం ద్వారా రైతుల ఆదాయం పెంపు**

**వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ**




అక్షర విజేత.రామాయంపేట
మెదక్ జిల్లా రామయంపేట్ మండలంప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ విధానంలో రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కాన్ఫరెన్స్ నందు అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి పంట వేయడం ద్వారా ఎకరానికి మొక్కల సంఖ్య పెరగడంతో పాటుగా వాటి నుండి వచ్చిన కొమ్మల ద్వారా అత్యధిక సంఖ్యలో కాయలు, గుడలు రావడం ద్వారా ప్రతి పంట యొక్క దిగుబడి పెరిగి రైతుకు అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని ఈ పంట వితనం దగ్గర నుండి కోత వరకు వివిధ దశల్లో చేపట్టవలసిన సాంకేతిక అంశాల గూర్చి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్త శ్రీ డాక్టర్ ప్రశాంత్ రైతులకు వివరించడం జరిగింది తదుపరి ఎలక్ట్రానిక్ వింగ్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించినటువంటి వివిధ వీడియోలను యూట్యూబ్ ద్వారా అధిక సాంద్రత పద్ధతిలో పంట వేయి పద్ధతి, వేసినటువంటి రైతుల అనుభవాలను వీడియో రూపంలో ప్రదర్శించడం జరిగింది అనంతరం ఇంతకుముందు సీజన్లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన శంకర్ అన్న రైతు తన అనుభవాలను తనకు కలిగినటువంటి లాభాలను ఇతర రైతులతో పంచుకోవడం జరిగింది తదుపరి పద్మశ్రీ శ్రీ చింతల వెంకటరెడ్డి అనే ఆదర్శ రైతు సివిఆర్ పద్ధతి ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినటువంటి ఉత్తమ రైతు తన పొలంలోని మట్టిని ఉపయోగించి మట్టిని వడగట్టి నీటిలో కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలను కొంతవరకు పోషక పదార్థాలను అందించడంలో విజయవంతమైనటువంటి రైతు యొక్క విజయ గాథలు మిగతా రైతులతో తన అనుభవాలను పంచుకోవడం జరిగింది అదేవిధంగా తాను చేస్తున్నటువంటి వివిధ రకాల సేంద్రీయ పద్ధతులను ఇతర రైతులకు వివరించడం జరిగింది అనంతరం వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు వ్యవసాయ విజ్ఞానం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ఈ రైతు నేస్తం కార్యక్రమం ప్రతి మంగళవారం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొని తమ వ్యవసాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు కావలసినటువంటి విత్తనాలు మరియు ఎరువులను సరిపడా నిలువలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అదేవిధంగా ప్రత్తి పంట వేసేటు వంటి రైతులు అన్ని బీటీ-2 విత్తన హైబ్రిడ్లు ఒకే రకమైనటు వంటి దిగుబడిని ఇచ్చే అవకాశం ఉందని దిగుబడి కేవలం పంట వేసేటు వంటి పద్ధతి నేల స్వభావం వాతావరణ అనుకూలతలు ఎరువుల మరియు పోషక యజమాన్యం తో పాటుగా సరైన సమయంలో సరైన మోతాదులో పురుగుమందుల పిచికారి వల్ల మాత్రమే దిగుబడి పెరిగే అవకాశం ఉందని కావున రైతులు ఒకే రకం ప్రత్తి విత్తన రకం వైపు మొగ్గు చూపాల్సిన అవసరం లేదని ఈ విధానంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా రైతులు తీసుకున్నటు వంటి విత్తనానికి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు రైతులకు కావలసినటువంటి క్రాప్ క్యాలెండర్ ను రూపొందించి రైతుకు తగిన సమయంలో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతులకు వివిధ సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు ఈరోజు రామాయంపేట రైతు వేదికలో పై అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవిందు గారితో పాటుగా వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీమతి వసంత సుగుణ మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ సతీష్ తో పాటుగా రామయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో గల వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులు పాల్గొన్నారు అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమీక్షలో ముఖ్యంగా విత్తనాల లభ్యత ఎరువుల లభ్యత రైతు బీమా పరిష్కారం అ%శీ%దేవిధంగా వర్షాకాలంలో చేయదగినటువంటి పంట నమోదు కార్యక్రమం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది.

## మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి బైపాస్ రోడ్డు బాధితులతోఅధికారులు సమావేశం ఆర్డీవో రమాదేవి



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి బైపాస్ రోడ్డు బాధితులతో అధికారులు సమావేశం నిర్వహించారు. మెదక్ ఆర్డీవో రమాదేవి ఈ సమావేశానికి హాజరయ్యారు రామాయంపేట పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేయవద్దని నిర్వాసితులు తేల్చి చెప్పారు. బైపాస్ రోడ్డు నిర్మాణం చేయడం వల్ల చిన్న సన్నకారు రైతులకు చెందిన కోట్ల రూపాయల విలువగల భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది నిరుపేదలు ప్లాట్లు కొనుగోలు చేశారని వాటి నుండి రోడ్డు నిర్మాణం చేయడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న మెదక్ సిద్దిపేట రహదారిని వెడల్పు చేసి జాతీయ రహదారిగా కొనసాగించాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. బైపాస్ రోడ్డు నిర్మాణం చేయడం వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని వ్యాపారాలు దెబ్బతిని వ్యాపారాలు సైతం రోడ్డున పడతారని వారు తెలిపారు. బలవంతంగా రోడ్డు నిర్మాణం చేస్తే ఆత్మహత్యలే శరణ్యమని వారు హెచ్చరించారు

## పరుచూరి మురళి తల్లి మృతికి మంత్రి పొంగులేటి నివాళులు



అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం : సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరుచూరి మురళి తల్లి మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విచారం వ్యక్తం చేశారు. నగరంలోని బైపాస్ రోడ్డులో గల వారి నివాసంలో ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర విద్యాసంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మిక్కిలినేని నరేంద్ర, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్, బోడా శ్రావణ్, షేక్ ఇమామ్, ఉమ్మినేని కృష్ణ, కాంపాటి వెంకన్న తదితరులు ఉన్నారు.

## ప్రవేట్ పాఠశాలకు పోదామా-ప్రభుత్వ పాఠశాల కు పోదామా???




అక్షర విజేత, మరికల్/ధన్వాడ:
మరికల్ : మరికల్ మండల కేంద్రంలో కొన్ని రోజులుగా వివిధ వాట్సాప్ గ్రూపులల్లో ప్రైవేట్ పాఠశాలల యాడ్స్ చూస్తూనే ఉన్నాము 10 జీపీఎ వచ్చింది, 100% రిజల్ట్స్, నాణ్యమైన విద్య, విశాలమైన వాతావరణం, కేరళ టీచర్స్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఇలా ఒక్కొక్కరు ఒకలా, వాస్తవానికి మరికల్ లో మంచి విద్యను, తల్లిదండ్రులు లేని కొందరి విద్యార్థులకు ఉచిత విద్య ప్రభుత్వ పాఠశాల లో అందిస్తున్నారు.
ప్రైవేట్ పాఠశాలల, స్కూల్ ఫీస్ కట్టాలి, బస్సు ఫీస్ కట్టాలి, బుక్స్ స్టేషనరీ ఇలా అన్ని డబ్బులతో కొనాల్సి ఉంటుంది,
కాని మరికల్ ప్రభుత్వ పాఠశాలల్లో కూడా 10 జీపిఎ వచ్చింది, 94% రిజల్ట్స్ వచ్చింది, ఇక్కడ కూడా నాణ్యమైన విద్య, విశాలమైన, హాలు వాతావరణం, అనుభవజ్ఞులై ఉపాధ్యాయులు ఉన్నారు, కానీ ప్రభుత్వ పాఠశాలల్లో ఫీస్ లేదు, బుక్స్ ఉచితం, డ్రెస్ ఉచితం, మధ్యాహ్న భోజనం ఉచితం ఇలా అన్ని ఉచితంగానే ఇంగ్లీష్ మీడియంలో అద్భుతమైన విద్యను అందిస్తున్నారు,
ఏది ఏమైనా విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పేది ఒక్కటే మొదటి ప్రాధాన్యత ప్రభుత్వ పాఠశాలలకు ఇవ్వండి, ఎక్కడ చదివిన అదే విద్య అదే రిజల్ట్, విద్యార్థులలో టాలెంట్ ఉండాలి అంతే,...!

## తాళ్ల రాంపూర్ లో బి.ఆర్.ఎస్. కార్యకర్త మృతి



అక్షర విజేత మోర్తాడ్ :
బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన బి .ఆర్. ఎస్. గ్రామ ముఖ్య కార్యకర్త శివరాత్రి రవి గత కొంతకాలంగా అనారోగ్యం పాలవడంతో మంగళవారం ఆకాల మరణం పొందారు. మృతి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియల్లో స్థానిక బి.ఆర్.ఎస్. నాయకులు కార్యకర్తలు పాల్గొని అంతిమ వీడుకోలు పలికారు. అనంతరం అకాల మరణం చెందిన కార్యకర్త కుటుంబాన్ని స్థానిక ఏరుగట్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏ. రాజా పూర్ణానందం, స్థానిక తాజా మాజీసర్పంచ్, తాజా మాజీ ఉపసర్పంచ్ ,గ్రామ, మండల రైతు సమన్వయ సమితి నాయకులు, పలువురు కార్యకర్తలు కలిసి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కలిసి 60,000, విరాళాలుగా సేకరించి ఆర్థిక భరోసా బాధిత కుటుంబానికి విరాళం అందించారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 12, 2024
హైదరాబాద్

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల ఎంపీగా విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు తీసిపోని విధంగా ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా బృందం గ్రామస్థాయిలో బలంగా పనిచేయడం వల్ల మాదిగల ఓట్లు బిజెపికి బలంగా షేర్ కావడం వల్ల కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల బలం ఎంతో గర్వించదగ్గదని జిల్లా వ్యాప్తంగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అదే విధంగా అతి త్వరలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం తుది ఫలితాలు వెలువడతాయని తెలియజేస్తూ ఇకముందు మహాజన సోషలిస్ట్ పార్టీ కార్యకర్తలు రాజ్యాధికారం దిశగా అడుగులు పడతాయని అది మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సాధ్యమైతదని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమని స్వామిదాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానం నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, సీనియర్ నాయకులు డప్పు మోహన్, బాబురావు ఎమ్మార్పీఎస్ నాయకులు రవికుమార్ శ్రీనివాస్ సమృద్ధి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నడిపిస్తున్న ఎస్.పి.ఆర్ .పాఠశాలను రద్దు చేయాలి.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపిస్తున్న ఎస్ పి ఆర్ ప్రైవేటు పాఠశాలను రద్దు చేయాలని పాఠశాల దగ్గర విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చేర్చుకుంటున్నారని వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలకు సంబంధించిన అనుమతులు ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు డీఈఓ నుండి ఎలాంటి అనుమతులు రాలేదని అన్నారు. పాఠశాలకు ఫైర్, ఎన్ ఓ సి, గ్రామపంచాయతీ అనుమతి లాంటివి ఏమి రాకున్నా యాజమాన్యం నడపడం సరైంది కాదని, విద్యాశాఖ అధికారులు యాజమాన్యాలతోటి కుమ్మక్కై విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 46 ని ప్రకారం యాజమాన్యం అన్ని రకాల అనుమతులు తెచ్చుకోవాలని,అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.
ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులురామావత్ లక్ష్మణ్ నాయక్,డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఏబీవీపీ జిల్లా నాయకులు అఖిల్,ఆకాష్,వైయస్సార్ విద్యార్థి సంఘం నాయకులు సిరాజ్ ఖాన్, విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా, అంకితభావంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా, అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కే జి బి వి వసతి గృహాలు, గురుకులాల నిర్వహణపై సంక్షేమ అధికారులు, గురుకులాల ప్రిన్సపాల్ లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులుగా విధి నిర్వహణలో ఎన్నో మంచి పనులు చేసే అవకాశం ఉంటుందని దీన్ని సద్వినియోగం చేసుకొని మనసుకు సంతృప్తినిచ్చే విధంగా మనసు పెట్టి పనిచేయాలన్నారు. ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ఎంతో డబ్బును వెచ్చిస్తుందని అయినప్పటికీ ఉత్తీర్ణత శాతం అనుకున్న స్థాయిలో లేకపోవడం దురదృష్టకరమని కలెక్టర్ అన్నారు. మనము పొందుతున్న జీతానికి న్యాయం చేస్తున్నామా? పని చేయకపోవడం వల్ల ఈ పిల్లల భవిష్యత్తు ఏంటి అనే కోణంలో ఆలోచించి వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని అధికారులకు హితవు పలికారు. వసతి గృహాల్లోని విద్యార్థుల ఉత్తీర్ణత ఈ దఫా 70 శాతానికి తగ్గకుండా పని చేయాలని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా పోటీ పడాలని ఆయన అన్నారు. వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు విద్యార్థులు వచ్చేసరికి పారిశుద్ధ్య పనులు చేపట్టాలాన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు విలువ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**తల్లి దండ్రుల పాత్రను పోషించాల్సింది మనమే: జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

దారిద్రరేఖకు దిగువనున్న ఉన్న గ్రామీణ, మధ్యతరగతి కి చెందిన అత్యంత పేద కుటుంబాల పిల్లలు వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తారని, తల్లిదండ్రుల పాత్రను పోషిస్తూ వారి బాగోగులను చూడాల్సిన బాధ్యత కూడా సంబంధిత అధికారులదేనని కలెక్టర్ అన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కనీస అవసరాలైన మంచినీరు , విద్యుత్తు, టాయిలెట్స్, ఫ్యాన్లు, తలుపులు కిటికీలు ఉండే విధంగా ముందస్తుగా చూసుకోవాలని అని తెలిపారు. ఏవైనా మరమ్మతులు ఉంటే నిధుల మంజూరు కాయ్ ప్రతిపాదనలు సమర్పించినట్లయితే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వసతి గృహాల్లో సబ్జెక్టుల వారీగా ట్యూటర్లను నియామకం చేసుకొని రాజీ పడకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఉత్తీర్ణత పైన మంచి విశ్వాసాన్ని తీసుకువచ్చి మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి ఉపేందర్, టిజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ రీజినల్ కోఆర్డినేటర్ శారద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా ఆవులు లేగ దూడల అక్రమ రవాణా నిషేధం జిల్లా అదనపు ఎస్పీయు రవీందర్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను మంగళవారం జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి పరిలిశించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో అదనపు ఎస్పీ మాట్లాడుతూ పశువులను రవాణా చేసే వ్యక్తులు పశువుల ట్రాన్స్పోర్ట్ కు సంబందించిన అన్ని రకాల నియమనిబంధనలు పాటించాలని, బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, లేత దూడల రవాణా చేయవద్దు అని, రవాణా చేయు పశువులకు ఫిట్ ఫర్ ట్రాన్స్పోర్ట్ సర్టిఫికెట్ ఖచ్చితంగా కల్గి ఉండాలని, జంతువులను రవాణా చేసే వ్యాపారాలు పరిమితిని మించి జంతువులను ఒకే వాహనం లో తరలించవద్దు అని, జంతువుకు జంతువుకు దూరం ఖచ్చితంగా పాటించాలని,పోలీస్ సిబ్బంది కూడా ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా అన్ని వాహనాలు తనిఖీలు చేయాలనీ అదనపు ఎస్పీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా డీఎస్పీ ఇన్స్పెక్టర్ డివి పి రాజు కూడా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్




అక్షర విజేత. రామాయంపేట
మెదక్: నియోజకవర్గ పరిధిలో కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీల పైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారిని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు సకాలంలో అందించాలని తెలిపారు. వానాకాలం మొక్కలు నాటడం లక్ష్యాన్ని నెరవేర్చారన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని, ఎమ్మెల్యే తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేస్తూ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం అధికారులు పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,డిఆర్డిఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు చెల్లించాలి... జిల్లా కలెక్టర్,కు వినతి పత్రం, డీఈఓ కార్యాలయం ముందు ధర్నా....





అక్షర విజేత,:మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం కింద ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలంటూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు టి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని డిఇఓ కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు నేటికీ మధ్యాహ్న భోజనం పథకం పెండింగ్ బిల్లులు సక్రమంగా అందలేదన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నారాయణపేట డిఇఓ మహమ్మద్ అలీ గారికి మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని మధ్యాహ్న భోజన కార్మికులు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజనం పథకం బిల్లులను కార్మికులకు అందే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ సీనియర్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ప్రేమ్ పావని, ప్రధాన కార్యదర్శి రవీందర్ మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిట్టెం పర్ణిక రెడ్డి నియోజకవర్గ పర్యటన...



అక్షర విజేత, మరికల్/ధన్వాడ:
బుధవారం ఉదయం 10:30 గంటలకు నారాయణపేట పట్టణంలోని గ్రౌండ్ హై స్కూల్ లో విద్యార్థులకు యూనిఫాం మరియు నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.
ఉదయం 11:00 గంటలకు నారాయణపేట పట్టణంలోని లాల్ మస్జిద్ దగ్గర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం మరియు నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.
మధ్యాహ్నం 12:00 గంటలకు దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలో గృహ ప్రవేశానికి హాజరవుతారు.
మధ్యాహ్నం 01:00 మరికల్ గ్రామంలో ఎల్లమ్మ దేవత ఉత్సవాల్లో పాల్గొంటారు.
మధ్యాహ్నం 01:30 గంటలకు మరికల్ గ్రామంలో డ్యాన్స్ స్టూడియో ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.
మధ్యాహ్నం 02:00 గంటలకు మరికల్ గ్రామంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం మరియు నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.
మధ్యాహ్నం 03:00 గంటలకు కోయిలకొండ మండలం తిర్మలంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం మరియు నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

## అక్రమ రవాణా చేస్తున్న, ఇసుక మరియు ట్రాక్టర్లను, పట్టుకున్న పోలీసులు




అక్షర విజేత సిద్ధిపేట
మంగళవారం రోజు తెల్లవారుజామున ఖాతా నుండి నంగునూరు కు చెందిన వల్లెపు అనిల్ తండ్రి రాములు,చామంతుల రమేష్ తండ్రి రాజయ్య ఇరువురి నివాసం ఖాతా మండలం నంగునూరు రెండు ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు వెళ్లి పట్టుకున్నారు.రాజగోపాలపేట పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూలి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల కేంద్రంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి-డి ఎల్ పి ఓ



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండల కేంద్రంలో రెండవ రోజు మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ను మంగళవారం కల్వకుర్తి డి ఎల్ పి ఓ శ్యాంసుందర్ పరిశీలించారు.వారి వెంట ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ ఉన్నారు.సర్వే ను పరిశీలించిన అనంతరం పంచాయతీ రికార్డులు,నర్సరీ లను పరిశీలించారు.ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ మాట్లాడుతూ మిషన్ భగీరథ సర్వేను పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి తాగునీరు వస్తుందా లేదా నల్ల కలెక్షన్ ఉందా లేదా మిషన్ భగీరథ నీరు సరిపడా వస్తుందా తదితర తాగునీటి సమస్యలపై నిర్వహించే సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి కు సూచించారు. నర్సరీలో మొక్కలను సిద్ధం చేసుకోవాలని నిర్వాహకులను కోరారు.కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి గణేష్ ఉన్నారు.

## మర్కుక్ మండల కేంద్రంలో ఘనంగా మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం వేడుకలు



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలంలోని శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవాలు మర్కుక్ గ్రామ పురోహితులు మాధవ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహంకాళి అమ్మవారి ఉత్సవాలను ఉద్దేశించి గ్రామ పురోహితులు మాధవ శర్మ మాట్లాడుతూ పూర్వకాలంలో మొర్సు వంశస్థులు వారి పొలంలో వ్యవసాయం చేస్తుండగా భూగర్భంలో ఉన్నటువంటి అమ్మవారి విగ్రహం బయటపడింది. అనంతరం గ్రామ పెద్దలు చెప్పినటువంటి మాట మేరకు మర్కుక్ గ్రామంలో భావానంద స్వామి యొక్క శిష్యులైనటువంటి బుచ్చి రామ్ రెడ్డి స్వామివారి ని అడిగేసరికి వారి సూచన మేరకు దొరికినటువంటి విగ్రహాన్ని అదే పొలంలో చర ప్రతిష్ట కావించమని తెలిపారు. వారి సూచన మేరకు ఇప్పటివరకు 50 సంవత్సరాలు పూర్తయినటువంటి తరుణంలో మళ్లీ అదే విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్ది నూతన దేవాలయాన్ని నిర్మించి పున ప్రతిష్ట చేశారు. ఎంతో మహిమగల విగ్రహం దొరకడం చేత మహంకాళి అమ్మవారిని ప్రతిష్ట చేయడం జరిగింది అని అన్నారు. చాలా కాలం నుండి ఎంతో వైభవంగా ఊరేగింపుతో బోనాల ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అదే తరుణంలో చాలా కాలం తర్వాత ఆ గుడి శిదిలం కావడం అనేటువంటిది జరిగింది. వాళ్ల కుమారులు మొర్సు వంశస్థులు సంకల్పించుకొని ఇదే మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మా తాత అయినటువంటి బుచ్చిరాం రెడ్డి నిర్మించారు కాబట్టి మేము కూడా వైభవపీతంగా అమ్మవారిని ప్రతిష్ట కార్యక్రమాన్ని చేసుకుందామని సత్సంకల్పం చేత అమ్మవారికి పాలాభిషేకం చండీయాగం పండితుల మధ్య వేదమంత్రాలతో అత్యంత వైభవంగా ప్రతిష్ట చేయడం జరిగింది.శ్రీ మహంకాళి అమ్మవారు ఎంతో మహిమాలతో కలదని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు కోరుకున్న కోర్కెలను తీర్చే అమ్మవారు శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయ అర్చకులు తెలిపారు.మర్కుక్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలు శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొన్న వారికీ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాధవ శర్మ,కార్తీక పంతులు,శేషి పంతులు, శంకర్ రెడ్డి, నరసింహారెడ్డి, విభీషణ్ రెడ్డి, రాంరెడ్డి,ప్రశాంత్ రెడ్డి,కిషోర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మొర్సు వంశస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు, మండల రైతులు



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన నిర్వహించారు. అందులో భాగంగా మర్కుక్ రైతు వేదిక నందు కార్యక్రమం నిర్వహించడం మండల వ్యవసాయ అధికారుల, మండల రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ పత్తి ని అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేసుకోవాలని సూచించారు.ఇందులో మొక్కల సంఖ్య పెరిగి దిగుబడులు పెరుగుతాయి అని రైతులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ పద్ధతిని రైతులు అందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం రైతు వేదికలలో నిర్వహించబడుతుందని రైతులకు తెలియజేశారు. రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీడియోకాన్ఫరెన్స్ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పద్ధతి విధానంలో రైతులు నేరుగా వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని రైతులతో అన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా గోపి ఐఏఎస్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ పంటల సాగులో మెలుకులకు సంబంధించిన వివిధ అంశాల గురించి ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు చర్చించబడుతుందని అన్నారు. కావున రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని,రైతాంగానికి ఉపయోగపడే విధంగా వివిధ విభాగాలకు చెందిన శాస్త్రవేత్తల ప్రముఖుల ద్వారా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామని రైతులు ఎక్కువ సంఖ్యల్లో ఆయా క్లస్టర్ పరిధిలో గల వీడియో కాన్ఫరెన్స్ రైతు వేదికల నందు అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతులను కోరారు.పద్మ శ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి సేంద్రియ వ్యవసాయం పై తన అనుభవాలను రైతులతో పంచుకున్నారు. మర్కుక్ రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ అవగాహన సదస్సు నందు ములుగు వ్యవసాయ సంచలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్,భాను శ్రీ, రైతులు సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## చేబర్తి గ్రామంలో బడిబాట కార్యక్రమం




అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల యొక్క ఆవరణంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి మర్కుక్ మండల తహసీల్దార్,చేబర్తి స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ విద్యార్థుల విద్యా అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అనేక సౌకర్యాలను కలిగిస్తుంది అని అన్నారు.కాబట్టి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునేందుకు తల్లిదండ్రులను కృషి చేయాలని కోరారు.ఇందుకు గ్రామస్తులు,గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీ శంకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కే. నర్సింహులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు సౌందర్య,అఖిల,గ్రామ సీఏలు గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు పంచాయతీ సెక్రెటరీ సిద్దేశ్వర, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు.







అక్షర విజేతబీ మరికల్/ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లా లోని జాజాపూర్ గ్రామంలో ఎస్ .బి.ఐ.బ్యాంకులో మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక ప్రగతిని సాధించాలని ఎస్,బి.ఐ, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ శ్రీమతి అనసూయ తెలిపారు. జాజపూర్ ఎస్,బీ,ఐ. బ్యాంకులో మేనేజర్ వెంకట శివతో కలిసి మహిళలకు మరియు గ్రామ ప్రజలకు ఏ పి వై, పి యం జె జె బివై , జేబీ వై , స్మార్ట్ కలర్, సుకన్య సమృద్ధి యోజన, ఇన్సూరెన్స్, అటల్ యోజన, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.బీ.ఐ, బ్యాంక్ మేనేజర్ కె. వెంకట శివ, కౌన్సిలర్ అనసూయ(లక్ష్మి) గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంక్షేమ చట్టాలను ఉల్లంగించరాదు

అక్షర విజేత విశాఖ బ్యూరో: ఈనెల 17వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జంతు సంక్షేమ చట్టాలను ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోబడునని, జంతు సంక్షేమ చట్టాలను ఉల్లంఘించరాదని విశాఖపట్నం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు, అక్రమ పశు వదలు కానీ అక్రమ జంతు రవాణా కానీ చట్టరీత్యా నేరం అని అవి ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, జంతు సంక్షేమ చట్టాలను ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవడానికి పోలీసు, రవాణా మరియు రెవెన్యూ శాఖలు మొదలైన విభాగాలతో సమన్వయం చేయడం జరిగిందని తెలిపారు, అలాగే జిల్లాలో ఉన్న వచ్చి సంవర్ధక శాఖ సంబంధిత అధికారులు అందరికీ మరియు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్సీకి కూడా అనుగుణంగా ఆదేశాలు జారీ చేయడం అయిందని తెలిపారు.జంతు సంక్షేమ చట్టాలను ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవడానికి పోలీసు, రవాణా మరియు రెవెన్యూ శాఖలు మొదలైన విభాగాలతో సమన్వయం చేయడం జరిగిందని తెలిపారు, అలాగే జిల్లాలో ఉన్న వచ్చి సంవర్ధక శాఖ సంబంధిత అధికారులు అందరికీ మరియు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్సీకి కూడా అనుగుణంగా ఆదేశాలు జారీ చేయడం అయిందని తెలిపారు.

# రాధక్క(నిర్మల) మృతి భారత విప్లవ ప్రతిఘటనోద్యమానికి తీరనిలోటు

## సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి అనుభంధ ప్రజాసంఘాల సంయుక్త పత్రిక ప్రకటనలో వెల్లడి.



అక్షర విజేత జవహర్ నగర్ కాప్రా
గోదావరిలోయ ప్రతిఘటన పోరాట నిర్మాత, అమరుడు కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి సతీమణి రాధక్క ఆలియాస్ నిర్మలక్క(80) మరణం, గోదావరిలోయ భారత విప్లవ ప్రతిఘటనోద్యమానికి తీరనిలోటు అని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ ప్రజాసంఘాల నాయకులు మంగళవారం రోజు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో వెల్లడించారు. జూన్-11, 2024, ఉదయం 12 గంటల ప్రాంతంలో హైదరాబాద్ లోని తన నివాస గ్రుహంలో తుదిశ్వాస విడిచారని ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్యా వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ గుర్తు చేశారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానం వెలుగులో కామ్రేడ్ సిపిరెడ్డి రూపొందిన విప్లవ ప్రతిఘటనోద్యమంలో తన చివరిశ్వాస వరకు రహస్య జీవితాన్ని అనుసరించి, రాజీలేని రాజకీయ పోరాట సిద్ధాంత పోరాటంలో ఎన్నో ఒడు దిడుగులను ఎదుర్కొన్నదని అన్నారు. సరైన లైన్ కోసం, బలమైన విప్లవ సంస్థ నిర్మాణం కోసం అవిరాళంగా శ్రమించిందని, అడవి ఉద్యమంలో ఎందరికో ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. 1984, నవంబర్-9 న కామ్రేడ్ సిపిరెడ్డి మరణం తర్వాత, భారత విప్లవోద్యమాన్ని సజీవంగా నిలబెట్టే క్రమంలో ప్రభుత్వ ఫాసిస్టు, పోలీసు నిర్భందాన్ని ఎదుర్కొని, పార్టీలో ఏర్పడిన అన్యవర్గ దోరణులను, అన్నిరకాల అవకాశవాదాలను ఓడించి, విప్లవ కారుల ఐక్యతకు ప్రదాన భూమిక వహించిదని కొనియాడారు.

## గోపాలపురం లో జములమ్మ తల్లి బోనాలు



అక్షర విజేత / పెంట్లవెల్లి
గోపాలపురం గ్రామం లో ఘనంగా జమ్మలమ్మ తల్లి బోనాలు నిర్వహించారు, రైతు కమిటీ ఆధ్వర్యంలో మొదటగా పెద్దమ్మ గుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి జములమ్మ తల్లికి మొదటి బోనం ఎత్తుకున్న రైతు కమిటీ అధ్యక్షుడు తూంకుట ప్రభాకర్ రెడ్డి, లోకం గౌడు అనంతరం ఊరేగింపుగా బోనం ఎత్తుకొని మహిళతో కలిసి జమ్ములమ్మ గుడి వరకు భక్తిశ్రద్ధలతో డబ్బు చప్పులతో ఊరేగింపుగా వెళ్లి జమ్ములమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించుకున్నారు,వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు,మేకల గోపాల్ యాదవ్,గుర్రపల్లి కురుమయ్య, బోయ రాముడు,సింగిల్ విండో డైరెక్టర్ మహేష్ మాజీ అధ్యక్షుడు సంజీవరెడ్డి గురుక ఆంజనేయులు,వెంకట్ నరసింహ రెడ్డి, సిరిగిరి శంకర్, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో రెండు రోజులు డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

**తుమ్మల, పొంగులేటితో కలిసి సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష**

**12న పాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ**

**మధిర నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**13న సీతరామ ప్రాజెక్టు పనుల పరిశీలన**



అక్షర విజేత నేలకొండపల్లి
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఖమ్మంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 12, 13న మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సాగునీటి ప్రాజెక్టుల పనుల పరిశీలన, అధికారులతో సమీక్షతో పాటు అభివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాలనపై ప్రత్యేక ద్రుష్టి సారించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన సీతరామ ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సంకల్పంతో ఇప్పటికే సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డితో కలిసి పలు మార్లు రాష్ట్ర సచివాలయంలో సమీక్షలు నిర్వహించారు. కాగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాజెక్టును ఈ నెల 13న మంత్రులతో కలిసి సందర్శిస్తారు. అధికారులు కాగితాల్లో చూపించిన పురోగతి, వాస్తవ స్థితిని పరిశీలించిన ఆనంతరం అక్కడే అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి దశ దిశ నిర్దేశం చేయనున్నారు. పట్టువదలని విక్రమార్కుడిగా ఇందిరా, రాజీవ్ సాగర్ (సీతరామ) ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భట్టి చాల పట్టుదలతో ముందుకు సాగుతున్న నేపత్యంలో అధికారులు సైతం ఇందుకు తగ్గట్టుగా మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశారు.

**పర్యటన సాగుతుందీలా**


%రెండు రోజుల పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఇలా పర్యటిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేయనున్నారు. ఆతరువాత ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, విద్య, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో శాఖల వారీగా సమీక్ష చేస్తారు. మధ్యాహ్నం 3 30 గంటలకు మధిర నియోజకవర్గం చింతకాని మండలం వందనం-పుట్టకోట, పాతర్లపాడు- గోవిందపురం గ్రామాల మధ్యన పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ నెల 13న ఖమ్మం నుంచి ఉదయం 8.30 గంటలకు సీతరామ ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరుతారు. ఉదయం 10గంటలకు దుమ్ముగూడెంకు చేరుకొని సీతరామ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. సీతరామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ రెగ్యూలేటర్, ఆశ్వారావుపేట మండలం బిజి కొత్తూర్లోని పంప్ హౌజ్, కెనాల్, ముల్కలపల్లి మండలం పంప్ హౌజ్-2, కమలపురం మండలం పూసుగూడెం లోని పంప్ హౌజ్-3, కెనాల్స్ పనులను పరిశీలిస్తారు. అలాగే కమలపురం వయా పాల్వంచ, కొత్తగూడెం, జూలూరుపాడు మీదుగా ఎన్కూర్ లింక్ కెనాల్ పనులను తనిఖీ చేయనున్నారు.

# ఎస్సీ వాడ కు కరెంటు ఉంటే ఎంత లేకపోతే ఎంత ?

**20 రోజులుగా చీకట్లోనే మగ్గుతున్న జనం !**

**పట్టించుకోని విద్యుత్ అధికారులు !**

**ఒక్క స్తంభం కోసం వచ్చి మా టైం వేస్ట్ చేసుకోవాలా అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్న కాంట్రాక్టర్ ! లైన్ మెయిన్ లు.**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పెద్ద కోమటి పల్లి గ్రామంలో ఎస్సీ వాడకు గత 20 రోజుల క్రితం ప్రమాదవశాత్తు శిథిలమైన ఒక స్తంభం విరిగిపోవడం జరిగింది. అదృష్టం కొద్దీ ఎవరికి ఏ హాని జరగ లేదు.కానీ అప్పటినుండి ఇప్పటివరకు ఎక్కడ స్తంభం అక్కడే విరిగిపడి ఉంది. ఎక్కడ వైర్లు అక్కడే పడి వుండడం జరుగుతుంది.లైన్ మెన్ గాని ఇతర ఉన్నత అధికారులు కానీ వచ్చి చూసిన పాపాన పోలేదు. పాపం ఆ ఎస్సి వాడ మొత్తం 20 రోజులుగా చీకట్లో నే మగ్గుతుండడం గమనర్వం.ఏ కరెంటు అధికారికి ఫోన్ చేసిన స్తంభం కాంట్రాక్టర్ రావాలని,మరియు ఆ స్తంభం కాంట్రాక్టర్ ఫోన్ చేసినప్పుడు ఒక్క స్తంభం కోసం వచ్చి నా టైం వేస్ట్ చేసుకోవాల అంటూ నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నడని ఆ ఎస్సి వాడ ప్రజలు గోడు వెళ్లిబోసుకుంటున్నారు.ఊరికి చివర్లో ఉన్న ఆ ఇండ్లల్లల్లోకి కరెంటు లేకపోవడంతో పాములు,తేళ్లు వచ్చి నాన ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.దయచేసి ఇప్పటికైనా కరెంటు అధికారులు స్పందించి స్తంభం వేసి దానికి కరెంటు సప్లై ఇస్తే మా ఇండ్లలోకి కరెంటు వస్తుందని మా బాధను గుర్తించాలని కరెంటు అధికారులను వేడుకుంటున్నారు.

# చంద్రబాబు కి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రమేష్



లిఅక్షర విజేత అనకాపల్లి:: ఆంధ్ర ప్రదేశ్ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికైన సందర్భంగా తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, విజయవాడ నగరంలో బుధవారం ఉదయం ఏ కన్వెన్షన్ లో జరిగిన ఎన్డీఏ కూటమి శాసనసభ్యుల సమావేశంలో పాల్గొన్న సీఎం రమేష్ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నుకున్న సందర్భముగా చంద్రబాబు నాయుడు కి పుష్పగుచం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎన్డీఏ కూటమి విజయం దేశం మొత్తానికి స్ఫూర్తినిచ్చిందని, ఎన్డీఏ సభాపక్ష నేతగా ఎన్నికైన చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు.


## ములుగు ఫారెస్ట్ రీసెర్చ్ కళాశాలలో జరిగిన ఉద్యానవన మూడవ స్నాతకోత్సవ కార్యక్రమం






అక్షర విజేత గజ్వేల్ :
15 సంవత్సరాల క్రితం మన దేశం లో వనరులు చాలా పరిమితంగా ఉండేవని , ఇప్పుడు మనం ప్రపంచం లోనే 5 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామనీ, ఇది మన విద్యావ్యవస్థ ద్వారా మాత్రమే సాధ్యమైందనీ తెలంగాణ ,ఝూర?ండ్ , పుదుచ్చేరి రాష్ట్రాల గవర్నర్ సీపీ.రాధాకృష్ణన్ అన్నారు.సిద్దిపేట జిల్లా ములుగు ఫారెస్ట్ రీసెర్చ్ కళాశాలలో జరిగిన ఉద్యానవన మూడవ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గవర్నర్ సిపి.రాధాకృష్ణన్, తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్. చాన్సలర్.గీతాలక్ష్మి లు పాల్గొని 285 మంది విద్యార్ధిని ,విద్యార్థులకు పట్ట సర్టిఫికెట్ లు అందించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ 15 యేండ్ల లో దేశం లో విద్య వ్యవస్థ చాలా మెరుగు పడిందనీ, ఇండియన్ ఎకానామీ మొదటి స్థానం లో రావడానికి యువత కృషి ఎంతో అవసరమని నరేంద్ర మోడీ అంటారని గుర్తు చేశారు.విద్యార్థులు చిన్న చిన్న విజయాలు సాధించి ఆనందించాలనీ ,ఇండియన్ జిడిపి పెరుగుదల లో 47 % అగ్రికల్చర్ ఐసీఐర్ లుదోహదపడుతున్నాయనీ అన్నారు.ఇప్పుడు మనమందరం నాలెడ్జ్ ఓరియెంటెడ్ ఐనం అని చిన్న చిన్న సక్సెస్ లను ఎంజాయ్ చేస్తే నే జీవితం లో పెద్ద పెద్ద విజయాలను సాధించగలమని అన్నారు.నేను అబ్రహం లింకన్ , నరేంద్ర మోడీ ఇద్దరినీ ఇన్స్పిరేషన్ గా తీసుకుంటా అని , అబ్రహం లింకన్ , నరేంద్ర మోడీ ఇద్దరు దేశ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేసే వ్యక్తులనీ అన్నారు.చిన్న స్థాయి నుండి నరేంద్ర మోడీ ప్రపంచం లోనే విలువైన నాయకుడిగా ఎదిగారనీ,దేశ వ్యవసాయ విధానాన్ని మెరుగుపరచడానికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందనీ అన్నారు.





## చంద్రబాబు హాయంలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి:: డా.ఊహ మహంతి



అక్షర విజేత విశాఖ బ్యూరో:: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోనే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని విశాఖకు చెందిన ప్రముఖ సామాజిక రాజకీయ విశ్లేషకురాలు డా. ఊహ మహంతి అన్నారు, నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా ఆమె హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు, గత మూడు పర్యాయాల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు పరిపాలించిన సమయంలోనే మన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు, మరలా నాలుగవసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం గొప్ప విషయమని, చంద్రబాబు నాయకత్వంలో జనసేన నేత పవన్ కళ్యాణ్ తో కలిసి కూటమిగా ఏర్పడిన కారణంగా రాష్ట్రం మరింత సృష్టిర పరిపాలనను అనుభవించి సమర్థవంతమైన అభివృద్ధిని పొందగలదని ఆకాంక్షించారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ కూడా సహకారం ఇస్తారని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు మరియు సంస్కరణలు దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు దోహదపడతాయని అన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు నాయుడుకి అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి మంత్రివర్గ సభ్యులుగా ప్రమాణం చేస్తున్న ఎమ్మెల్యే లందరికీ ఊహా మహంతి శు భాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా డంపు చేసిన ఇసుక పట్టుకున్న పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట
మిరుదొడ్డి గ్రామ శివారులో ఉన్న చంద్రశేఖర్ పౌల్ట్రీ ఫార్మ్ వద్ద మొగుళ్ళ మల్లేశం తండ్రి ఎల్లయ్య గ్రామము మిరుదొడ్డి అతను ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అందాజ 20 టన్నుల ఇసుకను అక్రమంగా డంపు చేసినదని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మిరుదొడ్డి పోలీసులు వెళ్లి పట్టుకున్నారు.మిరుదొడ్డి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## మహాలక్ష్మీ కంటి వైద్యాశాల ఉచిత కంటి వైద్యశిబిరం




అక్షరవిజేత, దేవరకొండ
పెన్షనర్స్ భవనం సేవాసదానంలో బుధవారం మహాలక్ష్మీ కంటి వైద్యశాల వనస్థలిపురం హైదరాబాద్ వారిచే పెన్షనర్స్ ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించు చున్నారు అని కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య జరిగిన కార్యవర్గం సమావేశంలో తెలియజేసినారు. అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ మాట్లాడుతూ అవసరం కలిగిన వారు ఈహెచ్ఎస్ హెల్త్ కార్డుతో రావాలని తెలియజేసినారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరం కలిగిన వారిని తమ వెంట హైదరాబాద్ తీసుకవెల్లి ఆపరేషన్ చేసి భోజనం వసతి, రవాణా వసతి కల్పించి దేవరకొండ చేరుస్తారు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వనం బుచ్చయ్య, జంపాల యాదగిరి ప్రభాకర్, పురుషోత్తం, ముసిని వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఉద్యన విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవం

అక్షర విజేత సిద్దిపేట
2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థూల జాతీయోత్పత్తిగా ఎదిగేందుకు భారత్ కు పుష్కల అవకాశాలు ఉన్నాయని, ఇది వికసిత్ భారత్ ద్వారా సాధ్యం అవుతుందని, అందులో యువత ప్రముఖ పాత్ర పోషించాలని తెలంగాణ, జార?ండ్ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ అన్నారు.సిద్దిపేట జిల్లా ములుగు లో జూన్ 11వ తేదీన జరిగిన కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం మూడో స్నాతకోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ మాట్లాడుతూ... భారత స్థూల జాతీయోత్పత్తికి 18% పైగా వ్యవసాయమే ఆధారమైన నేపథ్యంలో మరింత వృద్ధిరేటుకై ప్రభుత్వం సహజ, సేంద్రియ వ్యవసాయానికి మరింత మద్దతునిస్తుందని తెలిపారు. వ్యవసాయంతోపాటు ఉద్యాన అటవీ రంగాలకు ప్రాధాన్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో 70% పైగా గ్రామీణులకు ప్రధాన ఆదాయ వనరు వ్యవసాయమే అని, 82 శాతం పైగా చిన్న సన్నకారు రైతులే అని పేర్కొన్నారు. విద్యార్థులు విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని కష్టాలు ఎదురైతే విరామం ఇవ్వచ్చు కానీ వెనుక తిరిగొద్దని గవర్నర్ పిలుపునిచ్చారు. పెద్దగా ఆలోచించాలని వాటిని చేరుకునేందుకు ఆరంభం సైతం చేరువ అంతే పెద్దగా ఉండాలని అన్నారు. ప్రపంచంలో అబ్రహం లింకన్, నరేంద్ర మోడీ ప్రపంచంలో తనదైన ముద్ర వేశారని, పేదరికం ఆకలి బాధతో కొట్టుమిట్టాడుతున్న జనాలకు వాటి నుంచి విముక్తి కల్పించిన గొప్ప వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని గవర్నర్ పేర్కొన్నారు. చదువుతో సహా ప్రతి అంశంలో నాణ్యతను చూపించినట్టయితే విజయం తధ్యమని అందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. విద్యలో నాణ్యతను పెంపొందించేందుకు రాజ్ భవన్ ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని ఈ కార్యక్రమంలో గవర్నర్ తెలిపారు. తరుగుతున్న సాగు నేల, సహజ వనరులు, పంటల ఉత్పాదకత అలాగే పర్యావరణ మార్పుల నేపథ్యంలో సుస్థిర ఆహార, పోషక భద్రత సాధించడంతోపాటు సూపర్ ఎకానమిక్ పవర్ గా భారత్ ఎదిగేందుకు టెక్నాలజీ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ వి.గీతాలక్ష్మి అన్నారు. స్నాతకోత్వానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.... ప్రెసిషన్ ఫామింగ్, బిగ్ డేటా, కృత్రిమ మేదస్సు, రోబోట్స్, డ్రోన్స్, రిమోట్ సెన్సింగ్ వంటి ఆధునిక వ్యవసాయ విజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేయాలని, దాని ద్వారా పంటల ఉత్పాదకత పెరుగుతుందని ఆమె అన్నారు. పంట కోతనంతరం 20 నుంచి 30 శాతం దిగుబడి నష్టం జరుగుతున్న నేపథ్యంలో, పంట ఉత్పత్తుల మేలైన నిల్వలకు కావాల్సిన సదుపాయాల్ని కల్పించుకోవాలని అన్నారు. స్పీడ్ బ్రేకింగ్ ఉంటాయి ఆధునిక పరిజ్ఞానంతో తక్కువ వ్యవధి ఉండే నూతన రకాల అభివృద్ధి రెండు మూడు సంవత్సరాల్లోనే పూర్తవుతుంది అన్నారు. జీన్ ఎడిటింగ్, జీన్ పిరమిడ్ పద్ధతుల ద్వారా చలిని, అధిక వేడిని, నీటి ఎద్దడిని తట్టుకునే పంట రకాల రూపకల్పన సుసాధ్యమని పేర్కొన్నారు. ఉపాధి కోసం ఎదురుచూసే వ్యక్తిగా కంటే ఉపాధి కల్పించే శక్తిగా విద్యార్థులు ఎదగాలని డాక్టర్ గీతా లక్ష్మి పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ, ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు పుష్కల భవిష్యత్తు ఉన్న నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధిపై విద్యార్థులు దృష్టి సారించాలని నైపుణ్యభారత్ కు సైతం ఇది దోహదం చేస్తుందని ఆమె తెలిపారు. కష్టపడే లక్షణం విద్యార్థులు అలవర్చుకుంటే విజయం తప్పక వరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ బి. నీరజ ప్రభాకర్ స్వాగత ఉపన్యాసం, అలాగే అభివృద్ధి నివేదికను గవర్నర్ కు విన్నవించారు. మేలైన ఉద్యాన మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులకు అందిస్తుందని, అలాగే క్షేత్రస్థాయిలో రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆమె తెలిపారు. తెలంగాణలో రైతులు సాగు చేస్తున్న బాలనగర్ సీతాఫలం, ఆర్మూరు పసుపు తోపాటు మరికొన్ని స్థానిక పంటలకు భౌగోళిక గుర్తింపు, రైతు వంగడాల రిజిస్ట్రేషన్, పామ్ ఆయిల్ పై పరిశోధనలు, ప్రధాన ఉద్యాన పంటల్లో సేంద్రీయ సాగు, నూతన రకాల అభివృద్ధి ఆమె తెలిపారు. రైతులకు శాస్త్రీయతతో కూడిన ఉద్యాన దర్శిని ప్రచురణతో పాటు గ్రామాల దత్తత, విస్తరణ కార్యక్రమాల ద్వారా రైతులకు నూతన ఉద్యాన పరిజ్ఞానాన్ని అంద అందజేస్తున్నట్లు డాక్టర్ నీరజ ప్రభాకర్ తెలిపారు.విద్యార్థులకు బంగారు పతకాల ప్రధానం
బీఎస్సీ హానర్స్ హార్టికల్చర్ లో అత్యధిక ఓజిపిఏ సాధించినందుకు గాను 2023 బ్యాచ్ కు చెందిన ఆర్. వరలక్ష్మి మూడు బంగారు పతకాలు అందుకున్నారు. బిఎస్సి హానర్స్ ఫారెస్ట్రీలో పిసిసిఎఫ్ గోల్డ్ మెడల్ కె. రవళిబీ %ఎముఅం% గోల్డ్ మెడల్ కె. ప్రత్యూష అందుకున్నారు. ఎమ్మెస్సీ హార్టికల్చర్ లో అన్ని విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను ఎస్కేఎల్ టి ఎస్ హెచ్ గోల్డ్ మెడల్, అలాగే విద్యార్థినిలలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను, ఇంకా కూరగాయల విభాగంలో టాపర్గా నిలిచినందుకుగాను గాను ఎం.మాళవిక మూడు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. పండ్ల శాస్త్ర విభాగంలో జిఎస్ దివ్య, పూల శాస్త్ర విభాగంలో పీ. విద్య శ్రీ, అలాగే ఔషధ, సుగంధ ద్రవ్య పంటల విభాగంలో పి.మహేశ్వరి గోల్డ్ మెడల్స్ అందుకున్నారు.
విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రధానం
ఈ మూడవ స్నాతకోత్సవంలో 156 మంది కి ఉద్యాన డిగ్రీ, 50 మందికి ఫారెస్ట్ డిగ్రీ, 45 మందికి ఉద్యాన పీజీ, 30 మంది ఫారెస్ట్ పీజీ, అలాగే మరో ఆర్గుకి పీహెచ్డ్ డాక్టరేట్ పట్టాలు ప్రధానం .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ భగవాన్, డీన్ డాక్టర్ ఎం. రాజశేఖర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ కిరణ్, డిఎస్ఏ డాక్టర్ విజయ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీనివాసన్, ఉద్యాన శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, బోర్డు మెంబర్ డాక్టర్ ఆర్కే మాథూర్, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ యాత్రికులలకు భోజన వసతి

అక్షర విజేత సిద్దిపేట




అమర్నాథ్ యాత్రికులకు భోజన వసతి అత్యంత క్లిష్టమైన అమర్నాథ్ యాత్ర నిర్వహించే భక్తులకు భోజన వసతి కల్పించడం తాము చేసుకున్న పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు కొర్తివాడ లక్ష్మణ్ అన్నారు. మంగళ వారం సిద్దిపేట ప్రెస్ క్లబ్లో అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ట్రస్టు సభ్యులు మాట్లాడారు.

## బీమ్ గల్ మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ






అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని బడా భీమ్గల్, బాచన్ పల్లి, గ్రామంలలో ఐకెపి సేర్ఫ్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వము సరపర చేసిన ఉచిత దుస్తులను మంగళవారం భీంగల్ ఎం.ఈ.ఓ .స్వామి, భీంగల్ ఏ. పి .ఎం . రవీందర్ లు తెలంగాణరాష్ట్ర సీ.ఎం. రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత దుస్తులను ఐకెపి మహిళలు తయారీ చేసిన దుస్తులను పంపిణీ చేశారు. ఐకెపి సెర్ప్. మహిళా సంఘ సభ్యుల ద్వారా దుస్తులను కుట్టించి గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు,ఉచిత దుస్తులను పంపిణీ చేయాలని ఉద్దేశంతో అమలు చేస్తున్న ఈ పథకాన్ని, జిల్లా కలెక్టర్ జిల్లా డిఆర్డిఓ ఆదేశాల మేరకు మంగళవారం రోజున బడా భీమ్గల్ బాచన్పల్లి గ్రామంలలో విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎంఈఓ స్వామి, భీంగల్ ఏపిఎం రవీందర్ మాట్లాడుతూ ప్రబుత్వ ద్వారా పిల్లలకు దుస్తులను ఉచితంగా పంపిణీ చేయడం పట్ల ఐకేపీ. మహిళా సంఘాల ద్వారా కుట్టించి గవర్నమెంట్లు స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భీంగల్ మండల స్థాయిలో ఉన్న అన్ని గవర్నమెంట్ స్కూలుకు చదువుతున్న పిల్లలందరికీ ఐకేపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఐకేపీ ద్వారా భీంగల్ మండల స్థాయిలో టైలరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి దుస్తులను కుట్టించడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. దీంతో ఇటు ఐకెపి మహిళలకు ఉపాధి లభించడమే కాకుండా, అటు విద్యార్థులకు మెరుగైన కొట్టిన దుస్తులను పంపిణీ చేయడం గమనర్హమని వారు అంతేకాకుండా మరింత మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొంది, పూర్తిగా కొట్టడం నేర్చుకొని తమ కాళ్ళ మీద తాము బ్రతికేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టడం హర్షించదగ్గ నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ. స్వామి, భీంగల్ ఏపీఎం రవీందర్,ఐకెపి సీనియర్ సి.సి లు కుంట శ్రీనివాస్ ,పురస్తు నరేష్ ,గంగ సాయిలు గడాల రఘుపతి, భాస్కర్ గంగాధర్ లలిత, పోచంపల్లి క్రాంతి,మరియు వి.వో.ఏ. లు , గ్రామ సంఘాల అధ్యక్షులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యల మండల రైతు వేదిక నందు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులందరికీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉదయము 9 గంటల నుంచి 11 గంటల వరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పత్తి అధిక సాంద్రతతో సాగు గురించి ఆర్ఎఆర్ఎస్ డాక్టర్ ప్రశాంత్ (వరంగల్) వివరించారు.రైతు శంకర్, రెబ్బెన గ్రామం నుండి అధిక సాంద్రతలో పత్తి సాగు చేసి వారి యొక్క సొంత అనుభవాలను రైతులకు వివరించారు,పద్మశ్రీ గ్రహీత సిహెచ్ వెంకట్రెడ్డి మరియు పి వెంకటేశ్వరరావు వారి యొక్క అనుభవాలు సేంద్రియ సాగులో వివిధ కూరగాయల సాగు గూర్చి రైతులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి వాణి,ఎంపీపీ అగంతం రవళి,మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్,ఏఈఓ లు మంజుల,కారుణ్యకుమార్,శ్రీనివాస్,ప్రశాంత్,అల్లూరి రాజేశ్వర రెడ్డి,ఏ వంశీ,టి జగదీశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.




అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
బుధవారం జూన్ 12, 2024

# ప్రత్తి అధిక సాంద్రత పద్ధతిలో యాంత్రికరణ తప్పనిసరి

**రైతులు పత్తి పంట ఏపుగా పెరగకుండా మెపిక్వాట్ క్లోరైడ్ అనే మందు వాడుకోవడం మంచిది**

**మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి**



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
ప్రస్తుతం పెరుగుతున్న కూలీల సమస్య దృశ్య పత్తి పంట విత్తడం రైతులకు చాలా భారంగా మారింది కావున రైతులు పత్తి విత్తనాన్ని న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి విత్తనాలను విత్తుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు విజయ్,డాక్టర్ పల్లవి మర్కుక్ మండలంలోని ఇప్పలగూడెం గ్రామ రైతులకు సూచించారు.ఈ పద్ధతిలో వేసుకోవడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవచ్చని మొలక శాతం కూడా పెరుగుతుందని మరియు విత్తనాలు విత్తేటప్పుడు ఎరువులు కూడా వేసుకోవచ్చని రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు మరియు పూత తొందరగా మరియు తక్కువ రోజులలోనే కాయలు 20 నుండి 30 వరకు వస్తున్నాయి అని రైతులకు తెలియజేశారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఎకరాకు 25-30 కేజీ ల యూరియా 15 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుండి 7407 మొక్కల సంఖ్య ఉండటం వలన మొక్కలు బాగా పెరగడం,పంటకాలం ఎక్కువ అవ్వడం జరుగుతుంది.కావున తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వలన ఆశించిన మేరకు రైతుకు దిగుబడి రావడం లేదు అని సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ ప్రతినిధులు మనోజ్ వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రైతు నాగి రెడ్డి మరియు,రైతులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని యువతి బల్వన్ మరణం



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామానికి చెందిన బాబు సాహెబ్ కుమార్తె షేక్ రెహనా బేగం (23) తమ స్వగృహంలో మంగళవారం రేకులు పైపుకు సున్నితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వివరించారు. ఎస్సై వెంకటేష్ ఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఆయన కథను ప్రకారం నిందితుడుఎన్టీఆర్ జిల్లా వీర్లపాడు మండలం రంగాపురం గ్రామానికి చెందిన విస్లావత్ క్రాంతి కుమార్ రెహనా బేగం ప్రేమించుకున్నారు. అనుకోని రీతిగా వేరొక అమ్మాయిని వివాహం చేసుకున్న విషయం తెలుసుకున్న రెహనా బేగం అతనిపై మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా క్రాంతి కుమార్ జైలుకు వెళ్లి పదవ తారీఖున విడుదలైన విషయం తెలుసుకున్నాం బేగం మనస్తాపం చెంది నేడు ఉరేసుకున్నట్లు తెలిపారు. రెహనా బేగం తండ్రి మాబు సాహెబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ తెలిపారు

# ఐటిఐ కోర్సుల ప్రవేశాలకు గడువు పొడిగింపు

అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐ టి ఐ ల యందు నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ ( ఎన్ సి వి టి ) కోర్సుల ప్రవేశాలకు 14.06.2024 వ తేది వరకు పోడగించబడినది, కావున పదవ తరగతి పాసైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోగలరు.ప్రభుత్వ ఐ.టి.పీ సిద్దిపేటలో ఎలక్ట్రిషియన్ ఫిట్టర్, డ్రాఫ్ట్ మెన్, సివిల్, కోపా (కంప్యూటర్) మరియు డిజిల్ మెకానిక్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్/ కన్వీనర్ వి.వి. సుబ్బలక్ష్మి తెలిపారు.

# మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి..!

## ఎఫ్ ఎం ఎం ఎస్ ఎస్ కోఆర్డినేటర్ నిరుడు శిరీష




అక్షర విజేత మరిపెడ:-
మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలని ఎఫ్ ఎం ఎం ఎస్ ఎస్ మండల కోఆర్డినేటర్ నిరుడు శిరీష అన్నారు. మంగళవారం మండలంలోని వీరారం గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శిరీష మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలని, చిన్నపిల్లల కిడ్నాప్లను గుర్తించి ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని ఆమె వారికి సూచించారు. మహిళలు వివిధ సందర్భాలలో ప్రమాదాల్లో ఉన్నప్పుడు హెల్ప్ లైన్ కోసం 100,1098,181,1930 నెంబర్లకు డయల్ చేయాలని ఆమె తెలిపారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం అభినందనీయం, అయితే ఈ సందర్భంలో కొంతమంది మహిళలు ఈ ప్రయాణాన్ని దుర్వినియోగం చేస్తూ మహిళ లోకానికి చెడ్డపేరు తీసుకురావద్దన్నారు. ఉచిత ప్రయాణాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. మహిళలు స్వతంత్రంగా ఆర్థిక సౌలంబన కోసం పాటుపడాలని బ్యాంకుల నుండి రుణాలు పొంది, పిల్లల ఉన్నత చదువుల కోసం ఖర్చు చేయాలని, తద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏ శ్రీవాణి, ఆయమ్మ నాగలక్ష్మి, సుగుణ, దేవి సుగుణ, ఏకమ్మ ,శిరీష ,శైలజ, నాగమణి ,నరసమ్మ, భవాని, వెంకట నర్సమ్మ ,తదితరులు ఉన్నారు.

# సీపీ ఆఫీసులోకి పురుగుల మందు త్రాగి వచ్చిన మహిళ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
తమ భూమిని కబ్జా చేశారని పోలీస్ స్టేషన్లో, మున్సి పల్ కార్యాలయంలో, సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని తీవ్ర మనస్థాపానికి గురై నర్స మ్మ అనే వృద్ధురాలు ఆత్మహ త్యయత్నానికి పాల్పడిన ఘటన జిల్లాలో కలకలం రేపిం ది. మంగళవారం మధ్యాహ్నం మాక్లూర్ మండలం దాస్ నగర్ గ్రామానికి చెందిన నరసమ్మ అనే వృద్ధురాలు పురుగుల మందు సేవించి సిపి కార్యాల యానికి వెళ్ళింది. ఈ క్రమంలో సిపి కార్యాలయంలో నరసమ్మ అపస్మారస్థితిలోకి వెళ్ళింది. ఆమె వెంట వచ్చిన కూతురు గంగలక్ష్మి, మనవడు, మనవ రాలు తీవ్ర ఆందోళనకు గుర య్యారు. అక్కడున్న అధి కారు లు అంబులెన్స్ ద్వారా నరస మ్మను చికిత్స నిమిత్తం ప్రభు త్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో వృద్ధురాలు చికిత్స పొందుతుంది. ఈ విష యంపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. బాధిత మహిళ కూతురు గంగలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం. మాక్లూర్ మండలం దాస్ నగర్ గ్రామానికి చెందిన నరసమ్మ అనే వృద్ధురాలికి చెందిన 20 గజాల భూమిని కొందరు వ్యక్తు లు కబ్జా చేశారని ఆరోపిం చారు. న్యాయం చేయాలని గత కొన్ని రోజులుగా, స్థానిక పోలీస్ స్టేషన్ లో, మున్సిపల్ కార్యాలయంలో, సీపీ కార్యాల యంలో పిర్యాదు చేసిన ఇప్పటి వరకు మాకు న్యాయం జరగలేదని వాపో యారు. అంతేకాకుండా మా భూమిని కబ్జా చేయడమే కాకుండా ఒంటరిగా ఉన్న మా అమ్మ (నరసమ్మను) భయ భ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా తమ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.

# మంత్రి దామోదర రాజనరసింహతో సరిత తిరుపతయ్య,సంపత్ కుమార్ భేటీ...

## జిల్లాలోని పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘ చర్చ



అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల, అలంపూర్ రెండు నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి అంశాలపై జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహతో హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మరియు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమార్ సుదీర్ఘ చర్చ జరిపారు.గద్వాల, అలంపూర్నియోజకవర్గంలోని రిజర్వాయర్లు,గద్వాల జిల్లా 300 పడకల ఆసుపత్రి, అలంపూర్ 100 పడకల ఆసుపత్రి లో సిబ్బంది ,జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ,పబ్లిక్ హెల్త్ సెంటర్లు వంటి అనేక అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన జిల్లాను అభివృద్ధి చేసే దిశగా కృషి చేయాలని మంత్రి తో చర్చించారు.అనేక అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా ప్రభుత్వ సహకారంతో మీ జిల్లాకు నిధులను కేటాయించి వీలైనంత త్వరగా పెండింగ్ పనులన్ని పూర్తి చేస్తామని జిల్లా అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని మంత్రి దామోదర్ రాజ నరసింహ హామీ ఇచ్చారు.

# అక్రమంగా మొరము తరలిస్తున్న వారిపై కేసు నమోదు




అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామ శివారు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరమును తరలిస్తున్న 5 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని ట్రాక్టర్ యజమానులు బొబ్బిలి రాయ మల్లు,సంగని మల్లయ్య,దొమ్మటి ప్రసాద్,జంగిరి శ్రీశైలం,మొడీగొప్పల రఘు కేసు నమోదు దర్యాప్తు చేసినట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

# వానకాలం సాగుకు సిద్ధమవుతున్నారు రైతులు



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల వ్యాప్తంగా రైతులు వానకాలం సాగుకు సిద్ధమవుతున్నారు.రోహిణి కార్తీ తర్వాత వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు వేసుకునేందుకు దుక్కులు సిద్ధం చేసుకునే పనుల్లో బిజీబిజీగా ఉన్నారు.ఇప్పటికే ఎరువులు విత్తనాలు కొనుగోలు లో బిజీ బిజీగా ఉన్నారు. రైతులు కొనుగోలు చేయగా మరి కొంతమంది కొనుగోలు చేస్తున్నారు.ఎక్కువగా బీటీ పత్తి విత్తనాలను కొనుగోలుకి రైతులు అసక్తి చూపుతున్నారు. దీంతోపాటు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు.వానకాలం సంబంధించి జిల్లాలో వ్యవసాయఅధికారులు ప్రణాళికను సిద్ధం చేసి అంచనా వేశారు రైతులు పంటను ఎంత విస్తరణలో సాగు చేస్తారో అంచనా వేసి అందుబాటులో తీసుకొచ్చారు. రోహిణి లో విత్తనాలు వేస్తే పంటలకు ఎలాంటి చీడపీడలు రాకుండా పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతుల నమ్మకం వరి పత్తి మొక్కజొన్న జొన్న కందులు పెసర పంటలకు సంబంధించిన విత్తనాలు ఎంత మేరకు అవసరము అంచనా వేసుకుని జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎరువులు మాత్రం దశాల వారుగా తెప్పించనున్నారు. గజ్వేల్ కేంద్రంగా ఎరువుల రేక్ పాయింట్ ఉండగా సకాలంలో ఎరువులను జిల్లాలోని ప్రధాన పంటలకు సరఫరా చేసుకునే వీలుంటుంది వానకాలం జిల్లా వ్యాప్తంగా 5 లక్షల 50 ఎకరాల వివిధ రకాల పంటలను రైతులు సాగు చేయునట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు.

# ఉపాధ్యాయులపై డి ఎస్ సి అధికారుల సిరియస్

అక్షర విజేత సిద్దిపేట
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు జరపాలని నిర్ణయిస్తే అట్టి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కొందరు ఉపాధ్యాయులు తోటి టీచర్స్ ను తప్పు తోవ పట్టిస్తూ కోర్టులో కేస్ వేయడానికి డబ్బులు వసూలుచేస్తూ , ఏ విధంగానైనా బదిలీలు పదోన్నతులు ఆపాలని ప్రయత్నం చేస్తున్నారని, అట్టి ఉపాధ్యాయుల పై చర్య తీసుకోవాలని,వారి పేర్లను సేకరించే పనిలో డీ ఎస్ సి అధికారులు నిమగ్నమయ్యారు

# పిడుగుపాటుకు రైతు మృతి



అక్షర విజేత సిద్దిపేట
పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన తొగుట మండలంలో చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా తొగుట మండలం జప్తి లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కడారి శ్రీశైలం అనే రైతు వ్యవసాయ పొలం వద్ద పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురయ్యాడు. స్పృహ కోల్పోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న విషయాన్ని గమనించిన స్థానిక రైతులు వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు శ్రీశైలం మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 12, 2024
హైదరాబాద్

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్




**అక్షర విజేత.మెదక్**

మెదక్: నియోజకవర్గ పరిధిలో కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీల పైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారిని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు సకాలంలో అందించాలని తెలిపారు. వానాకాలం మొక్కలు నాటడం లక్ష్యాన్ని నెరవేర్చారన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని, ఎమ్మెల్యే తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేస్తూ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం అధికారులు పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,డిఆర్డిఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరిన సరిత..

### జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య...



**అక్షర విజేత గద్వాల బ్యూరో:**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కని జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్, గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మర్యాద పూర్వకంగా కలిసి,గద్వాల నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ లో గల నూతన సీసీ రోడ్లు, డ్రెయినేజీ,ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతి భవనాలు లేని గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం పలు అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని మంత్రి సీతక్కను జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య కోరారు.. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా శానిటేషన్ లను పంచాయతి లకు అందించేందుకు గాను కృషి చేయాలని వినతిపత్రంలో సీతక్కకు సరితమ్మ తెలిపారు...

## వాన రాక కోసం రైతన్న ఎదురు చూపు



**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి మండలంలో వానాకాలం సీజన్లో ఇప్పటికే రైతులు పంట పెట్టుబడి పెట్టి విత్తనాలు నాటి వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. నైరుతి ఋతువనాల రావాల్సిన సమయం అయి రాష్ట్రంలో కి ప్రవేశించిన కానీ విస్తారమైన వర్షాలు కురువక రైతన్నలు మనోవేదనకు గురువతున్నారు. వాతావరణ శాఖ రానున్న మూడు రోజుల్లో వర్షం కురుస్తుందని తీపి కబురు తెలపడం తో రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లు విరుస్తుంది. వాన పడితేనే విత్తనం మొలకెత్తితేనే రైతన్నకు ఆనందం వాన పడకపోతే పెట్టిన పెట్టుబడి మొత్తం తుడిచిపెట్టుకుపోతుంది విత్తనం మొలకెత్తకపోగా ఆర్థికంగా కూడా నష్టపోవాల్సి వస్తుంది నైరుతి రుతుపవనాల వల్ల విస్తారంగా వర్షాలు పడి రైతన్నల ముఖాలలో ఆనందం కనబడాలని ఆశిస్తున్నారు

## అభివృద్ధి పనులకు ఆలస్యం వద్దు

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి






**అక్షర విజేత మహేశ్వరం**

వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,నివాసంలో తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన కమిషనర్ మరియు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులు మున్సిపాలిటీలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు తీరు అదేవిధంగా ఎన్నికల కంటే ముందు శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల తీరు ఎక్కడైతే అభివృద్ధి పనులు నిలిచిపోయాయో తక్షణమే అట్టి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి సమావేశంలో ముఖ్యంగా ఇంటర్నల్ రోడ్డు లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వ్యవస్థ, సెంట్రల్ లైటింగ్ సిస్టం, పలు అంశాలపై చర్చించారు.అదేవిధంగా వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రజలకు అధికారులు అందరూ కూడా అందుబాటులో ఉండాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మరియు డి ఈ, ఏ ఈ మరియు ఇతర అధికారులు మరియు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అండ.. అక్రమ దందా..

### -అవినీతిమయంలో జీహెచ్ ఎంసీ..
### -ముడుపుల మత్తులో టౌన్ ప్లానర్..!
### -ప్రభుత్వ ఖజానాకు గండి..




**శేరిలింగంపల్లి అక్షర విజేత** అధికారులు అండదండలు చూసుకొని అక్రమ నిర్మాణధారులు విచ్చలవిడి తనాన్ని అవలంభిస్తూన్నారు.. ఇందులకు నిలువెత్తు నిదర్శనం ఆయా ప్రాంతాల్లో అక్రమంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చూస్తుంటే కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. భవన నిర్మాణం చేయాలంటే స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు టౌన్ ప్లానింగ్ భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తూ సూచనలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. కానీ స్థానిక జీహెచ్ ఎంసీ పరిధిలో మాత్రం కొందరు అవినీతికి అలవాటు పడిన అధికారుల తీరుతో ఇందుకు భిన్నంగా మారిపోయింది. ఇక్కడి అధికారులను ముడుపులతో మ్యానేజ్ చేస్తే నిర్మాణాలు ఎంతైనా.. ఎలాగైనా నిర్మించుకోవచ్చు.. తాజాగా స్థానిక శేరిలింగంపల్లి పరిధిలోని కొండాపూర్ డివిజన్ బ్లాక్-ఏ, ప్లాట్ నెంబరు 346 నందు అనుమతులు ఒకలా, తీసుకొని నిర్మాణం మరొకలా నిర్మిస్తున్నా స్థానిక జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా వదిలేయడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక టౌన్ ప్లానర్ కనుసన్నల్లోనే ఈ తతంగం నడుస్తుందని పలువురు విమర్శించుకుంటున్నారు. నిర్మాణ దారులు విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుపుతున్నా, అడ్డుకోవాల్సిన అధికారులే అమ్యామ్యాలకు అలవాటు పడి దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారనే గుసగుసలు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జీహెచ్ ఎంసీ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు స్పందించి, స్థానిక పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఫలితాలను రాబట్టాలి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కస్తూర్బా,మోడల్ స్కూల్ ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో విద్యుత్, టాయిలెట్లు,ప్రహరీ గోడ నిర్మాణం తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారురాష్ట్రంలో వెలాదిగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతున్నారువిద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు ప్రతి బాలికల పాఠశాల కళాశాలల వద్ద ఇవ్ టీజింగ్,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారికి అదేశించి,అట్టి పరిసర ప్రాంతాలలో తన సొంత నిధుల నుంచి సీసీకెమెరాలు ఏర్పాటు చేయిస్తానాని హామీ ఇచ్చారు

## హైనా వరుస దాడులతో కలకలం



**అక్షర విజేత సిద్దిపేట**

చిన్నకోడూర్ మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్ద అర్ధరాత్రి వేళల్లో హైనా మేకలు, గొర్రెలు, దూడలపై గత కొద్ది రోజుల నుంచి దాడులు చేస్తుందని రైతులు అంటున్నారు. చిన్నకోడూర్ మండలం వ్యాప్తంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున చంద్రాపూర్ గ్రామంలో రైతు వెంకటయ్య కు చెందిన రెండు మేక పిల్లలు హైనా దాడిలో మృతి చెందగా, ఒక దూడకు తీవ్ర గాయాల పాలయ్యింది.

## సి బి ఎన్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరిన కే వి బి పురం ఉమ్మడి ఎన్డీఏ కూటమి

## వీడ్కోలు తెలిపిన ఎంపీడీవో రెడ్డయ్య



**అక్షర విజేత కెవిబిపురం**

తిరుపతి జిల్లా కేవీబీ పురం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగవసారి విజయవాడ లో (గన్నవరం) బుధవారం 11:30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం తిరుపతి జిల్లా కెవిబిపురం మండల తెలుగుదేశం పార్టీ నేతలు (50 మంది) ఆర్టీసీ బస్సులో ప్రయాణమయ్యారు ఈ సందర్భంగా ఎంపీడీవో రెడ్డయ్య ఆర్ఐ సుబ్రహ్మణ్యం మరియు ప్రభుత్వ సిబ్బంది వారికి వీడ్కోలు పలికారు. చంద్రబాబు నాయుడు జిందాబాద్ పవన్ కళ్యాణ్ జిందాబాద్ మోడీ జిందాబాద్ అంటూ నినాదాలు పలుకుతూ బయలుదేరారు కే వి బి పురం మండలంలోని 39 పంచాయతీ నుంచి ముఖ్యమైన నేతలు మూడు పార్టీలకు సంబంధించి ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరిన వారిలో ఉన్నారు

